జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి  బుధవారం 25 మార్చి 2026  సంపుటి : 1  సంచిక : 81  వెల: రూ.5  పేజీలు: 08  RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com



## ఆలాంటి తప్పు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అనుకోను

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- డిలిమిటేషన్ అనేది ఎప్పుడో జరగాలి.. ఇప్పటికే ఆలస్యమైంది
- ఏపీ విభజన చట్టంలోనే నియోజకవర్గ పునర్విభజన హామీ ఉంది

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నాం

- సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి
- పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై రాజ్యసభలో ప్రధాని ప్రకటన
- యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు
- పశ్చిమాసియా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు






## మళ్లీ జేడీయూ చీఫ్‌గా నీతీశ్ కుమార్ ఎన్నిక

- వరుసగా నాలుగోసారి పార్టీ చీఫ్ పదవి
- 20 ఏళ్ల సీఎం పదవికి త్వరలోనే నీతీశ్ వీడ్కోలు
- ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం

2



## విజయవాడకు మూడు గంటల్లో చేరే విధంగా రహదారి నిర్మాణం

- ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని అసెంబ్లీలో కోమటిరెడ్డి ప్రకటన

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ రహదారి ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తరువాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై ప్రశ్నించారు. అనేక కళాశాలలు - మిగతా3లో

# అసెంబ్లీలో మాటల యుద్ధం

- కేంద్రం నిధులపై సభలో బీజేపీ, కాంగ్రెస్ మాటల యుద్ధం
- బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వాదనలు
- బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు సీతక్క కౌంటర్




హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్?పై చర్చ సమయంలో ఆరు గ్యారంటీల అమలు, వికలాంగులు వితంతుల పెన్షన్? పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్? చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు. వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, - మిగతా3లో



## మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది

- అదో యూనివర్సల్ జోక్
- ప్రధాని మోదీపై మండిపడ్డ రాహుల్
- కొవిడ్ సమయంలో జరిగిన విషాదాలు మర్చిపోయారని ఎద్దేవా



## ఒకే దేశం, ఒకే చట్టం

- గుజరాత్‌లో యూనిఫాం సివిల్ కోడ్‌కు ఆమోదం
- గుజరాత్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) బిల్లు ప్రవేశపెట్టిన సీఎం భూపేంద్ర పటేల్
- ఆమోదం తెలిపిన గుజరాత్ శాసనసభ గుజరాత్ శాసనసభ ఏకీకృత పౌర స్మృతి బిల్లు, 2026ను ఆమోదించింది.

# నిప్పుపై నిగ్గు తేల్చండి



- అమరావతిలో జరుగుతున్న వరుస అగ్నిప్రమాదాలపై కారణాలు వెలికి తీయండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి

రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలు నిజంగా ప్రమాదాలా, లేక దాని వెనుక కుట్ర కోణం ఉందా అనేది వెలికి తీయాలని సిఎం ఆదేశించారు. వరుస ఘటనలు, అవి జరుగుతున్న తీరు చూస్తుంటే కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందని... ఆ దిశగా మరింత లోతుగా అన్నికోణాల్లోనూ విచారణ జరపాలని - మిగతా3లో



## అందుకే సీట్ల కోసం రాజీపడ్డా

- ఈసారి అవకాశాలు పెరుగుతాయి: పవన్ కల్యాణ్
- జనసేన ప్రజాప్రతినిధులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ
- సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై సమావేశంలో చర్చ
- పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని వెల్లడి

## ఏపీ పర్యాటక ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

విశాఖలో రూ. 100 కోట్లతో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్

సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్



అమరావతి

రాష్ట్ర పర్యాటక రంగం ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మారుతోందని, ఈ రంగంపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న సమీక్షా సమావేశం నేపథ్యంలో మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి దుర్గేష్ తన ఛాంబర్ లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా రాబోయే 15 ఏళ్లకు ఏపీటీడీసీ ఆర్థిక - మిగతా3లో

# మళ్లీ జేడీయూ చీఫ్‌గా నీతీశ్ కుమార్ ఎన్నిక

జేడీయూ జాతీయ అధ్యక్షుడిగా నీతీశ్ కుమార్ మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కీలకమైన పార్టీ పదవి కోసం కేవలం ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం (మార్చి 24న) ఉదయం 11 గంటలకు ముగిసింది. దీంతో ఆయనే మళ్లీ జేడీయూ జాతీయ అధ్యక్షుడు కావడం ఖరారైంది. ఈమేరకు వివరాలతో జేడీయూ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నీతీశ్‌కు ఎన్నిక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. జేడీయూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ రాజ్యసభ ఎంపీ అనీల్ ప్రసాద్ హెగ్డే ఎన్నిక పత్రాన్ని నీతీశ్‌కు ప్రదానం చేస్తారని తెలిపింది. ఈ కార్యక్రమంలో జేడీయూ పార్లమెంటరీ పార్టీ నేత సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్), రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్, ఇతర సీనియర్ నేతలు పాల్గొంటారని పేర్కొంది.

**వరుసగా నాలుగోసారి జేడీయూ చీఫ్ పదవి**

జేడీయూ జాతీయ అధ్యక్ష పదవికి నీతీశ్ ఎన్నిక కావడం వరుసగా ఇది నాలుగోసారి. ఆయన తొలిసారిగా 2016లో శరద్ యాదవ్ స్థానంలో జేడీయూ అధ్యక్ష బాధ్యతలను చేపట్టారు. ఇక 2019లో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2023 డిసెంబర్‌లో లలన్ సింగ్ రాజీనామా తర్వాత మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు 2026 మార్చిలో నాలుగోసారి పార్టీ చీఫ్‌గా ఎన్నికయ్యారు.




ఈ కొత్త పదవీకాలం 2028 వరకు కొనసాగుతుంది.

**20 ఏళ్ల సీఎం పదవికి వీడ్కోలు : ఇక జాతీయ రాజకీయాల్లోకి**

మార్చి 16నే రాజ్యసభ ఎంపీగా నీతీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ, నిబంధనల ప్రకారం మరో ఆరు నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగొచ్చు. కానీ ఆయన ఈ నెలాఖరులోగా సీఎం పదవికి రాజీనామా చేసి, ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలను స్వీకరించే అవకాశాలు ఉన్నాయి. దీంతో నీతీశ్ 20 ఏళ్ల ముఖ్యమంత్రి పదవీకాలం ముగియనుంది. రాజ్యసభ ఎంపీ పదవిని స్వీకరించడం ద్వారా నీతీశ్ కుమార్ లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, విధాన పరిషత్ ఇలా నాలుగు సభల్లోనూ సభ్యునిగా పనిచేసిన అరుదైన గౌరవాన్ని పొందుతారు.

**మా విన్నపం వల్లే నీతీశ్ నామినేషన్ : సంజయ్ కుమార్ ఝా**

ఇటీవలే జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా కీలక వ్యాఖ్యలు చేశారు. జేడీయూ జాతీయ అధ్యక్ష పదవి కోసం నీతీశ్ కుమార్ తరఫున తామే నామినేషన్‌ను దాఖలు చేశామని ఆయన వెల్లడించారు. కేవలం పార్టీ నేతల విన్నపం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను చేపట్టేందుకు నీతీశ్ సిద్ధమయ్యారని స్పష్టం చేశారు.

**బిహార్ వికాసం కోసం జేడీయూను నీతీశ్ నడపాలి : రామ్‌నాథ్ ఠాకూర్**

నీతీశ్ కుమారే తమ పార్టీ అధినేత అని జేడీయూ రాజ్యసభ ఎంపీ రామ్‌నాథ్ ఠాకూర్ తెలిపారు. పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే మళ్లీ పార్టీ పగ్గాలను ఆయన చేపడుతున్నారని చెప్పారు. బిహార్ వికాసం కోసం జేడీయూను జాతీయ స్థాయిలో నీతీశ్ నడపాల్సిన అవసరం ఉందన్నారు.

**జేడీయూకు కేసీ త్యాగి గుడ్‌బై**

జేడీయూ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన సీనియర్ నేత కేసీ త్యాగి మార్చి 17న పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన మార్చి 22న రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డీ) పార్టీలో చేరారు. కేసీ త్యాగికి ఆర్ఎల్‌డీ చీఫ్, కేంద్ర మంత్రి జయంత్ చౌదరి స్వాగతం పలికారు. తాజాగా కేసీ త్యాగి మీడియాతో మాట్లాడుతూ తనకు, నీతీశ్ కుమార్‌కు ఎలాంటి వ్యక్తిగత గ్యాప్ లేదని తేల్చి చెప్పారు.

# మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది

పశ్చిమాసియా సంక్షోభం గురించి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మన విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయిందని దుయ్యబట్టారు. అంతర్జాతీయ స్థాయిలో ఇదొక హాస్యాస్పదమైన అంశంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ భవన ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక, ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు పాకిస్థాన్ ఒక మధ్యవర్తిగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో రాహుల్, మోదీ సర్కార్?పై విమర్శల వర్షం కురిపించారు. "మన దేశ విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది. దీన్ని అందరూ ఓ యూనివర్సల్ జోక్?లా భావిస్తున్నారు. మోదీ ఏం చేయగలరో, ఏం చేయలేరో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్?నకు కచ్చితంగా తెలుసు. ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఆయన నిన్న పార్లమెంట్?లో ఏమాత్రం సంబంధం లేని ప్రసంగం చేశారు. వాస్తవానికి ఆయన భారత ప్రధానిగా అనిపించాలి. కానీ ప్రస్తుతం ఆయన ఆ పొజిషన్?లో లేరు. దీని వల్ల ప్రజలు బాధపడాల్సి వస్తోంది. 'ఎల్?పీజీ, పెట్రోల్ ధరలు పెరగడం ఆరంభం మాత్రమే, పరిస్థితి కొవిడ్? లాగా ఉంటుందని' మోదీ అంటున్నారు. కానీ కరోనా సమయంలో ఎంత మంది చనిపోయారో, ఎన్ని విషాధాలు జరిగాయో ఆయన మర్చిపోయారు."

**ఆ చర్చలో పాల్గొనలేను!**

కేరళలో తనకు ఒక కార్యక్రమం ఉన్నందున, పశ్చిమాసియా



ఉద్రిక్తతలపై బుధవారం జరిగే అఖిలపక్ష సమావేశంలో తాను పాల్గొనలేనని రాహుల్ గాంధీ తెలిపారు. "మమ్మల్ని వారు అఖిలపక్ష సమావేశానికి పిలిచారు. అందులో చర్చ జరగాలి. కానీ వాళ్లు ఒక నిర్మాణాత్మకమైన తప్పు చేశారు. వ్యవస్థను నాశనం చేశారు. దానిని సరిదిద్దలేం. ప్రధాని మోదీ కూడా అది చేయలేరు. నేను మీకు రాతపూర్వకంగా ఒక విషయం చెప్పగలను. మోదీ భారతదేశం గురించి, భారత రైతుల ప్రయోజనాల కోసం పనిచేయరు. ఆయన అమెరికా, ఇజ్రాయెల్? చెప్పిందే చేస్తారు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మనల్ని రక్షించడానికి మోదీ సిద్ధంగా ఉన్నారా?**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావాలు మన దేశంపై పడే అవకాశం ఉందని, అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పార్లమెంట్?లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. యుద్ధ ప్రభావం నుంచి తప్పించుకోవడానికి మనం సిద్ధపడాల్సింది పోయి, ఆ బాధ్యతను కేంద్రం బయటివారికి అప్పగించిందని, పదేపదే హెచ్చరికలు చేసినా, తగు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన ఎక్స్ వేదికగా ఆరోపించారు. ఎల్?పీజీ సిలిండర్ల నిరంతర సరఫరా, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తమిళులను రక్షించడం, విద్యుత్ కేంద్రాలకు గ్యాస్? సరఫరా కేటాయింపు పరిమితులను పెంచడం మొదలైనవాటిని కోరుతూ మార్చి 11న తాను ప్రధాని మోదీకి ఓ లేఖ రాసిన విషయాన్ని స్టాలిన్ గుర్తు చేశారు.

""పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింత తీవ్రమై, దాని ప్రభావం స్పష్టంగా మనపై పడుతున్న తరుణంలో, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎల్?పీజీ సిలిండర్లు నిరంతరం లభించేలా చేయాలి. గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన తమిళులను రక్షించాలి. విద్యుత్ కేంద్రాలకు గ్యాస్? సరఫరా కేటాయింపులపై ఉన్న పరిమితులను సవరించాలి' అని కోరుతూ నేను మోదీకి లేఖ రాశాను. ఆ మరుసటి రోజే, అంటే మార్చి 12న ప్రతిపక్ష పార్టీలు అన్నీ యుద్ధ ప్రభావాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తూ నిరసన చేపట్టాయి. అయినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో మార్చి 14న తమిళనాడు ప్రభుత్వం స్వయంగా ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, సహాయక చర్యలను ప్రకటించింది" అని స్టాలిన్ పేర్కొన్నారు.

# ఒకే దేశం, ఒకే చట్టం

గుజరాత్ శాసనసభ ఉమ్మడి పౌరస్మృతి (ఖజజ) బిల్లు, 2026ను మంగళవారం ఆమోదించింది. దీంతో దేశంలో యూసీసీ బిల్లును ఆమోదించిన రెండో రాష్ట్రంగా గుజరాత్ నిలిచింది. 2024 ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ సర్కార్ మొదటసారిగా ఈ బిల్లును ఆమోదించింది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంగళవారం యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు-2026ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ యూసీసీ అమలుపై తుది నివేదికను సమర్పించిన వారం రోజుల తర్వాత ఈ బిల్లును అసెంబ్లీ ముందుకు తీసుకురావడం గమనార్హం. గుజరాత్ అసెంబ్లీలో ఈ ఉమ్మడి పౌరస్మృతి బిల్లుపై చర్చించి, అనంతరం ఓటింగ్ నిర్వహించారు. "ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు జరిగాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు గుజరాత్‌లో యూసీసీ బిల్లును ప్రవేశపెట్టాం. మతాలు వేర్వేరుగా ఉండవచ్చు. కానీ సత్యం ఒక్కటే. న్యాయం ఒక్కటే. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తర్వాత, దేశంలో ఏకీకృత చట్టాన్ని తీసుకురావడానికి ఒక ప్రయత్నం జరిగింది. ఈ బిల్లు గుజరాత్ పౌరుల ఆకాంక్షలను, సమగ్రతను అనుసంధానించే ఒక గొప్ప ముందడుగు. వివిధ మతాలకు, వర్గాలకు వేర్వేరు నియమాలు ఉండకూడదు. రాజ్యాంగం అందరికీ సమానంగా వర్తించినట్లే, ఈ చట్టం కూడా అందరికీ సమానంగా వర్తిస్తుంది."

మతంతో సంబంధం లేకుండా!



ఉమ్మడి పౌరస్మృతి బిల్లు కనుక ఆమోదం పొందితే, మతంతో సంబంధం లేకుండా వివాహం, విడాకులు, వారసత్వం, సహజీవన సంబంధాలు నియంత్రించడానికి ఒక ఉమ్మడి చట్టం అమల్లోకి తీసుకురావచ్చు. మరీ ముఖ్యంగా ఇది సహజీవన సంబంధాలను నమోదు చేసుకోవడానికి, అలాగే అధికారిక ప్రకటన చేసి, వాటిని రద్దు చేసుకోవడానికి వీలుకల్పిస్తుంది. వాస్తవానికి ఈ బిల్లు బహుభార్యత్వాన్ని నిషేధిస్తుంది. వివాహ సమయంలో వధూవరులు ఇద్దరికీ బతికి ఉన్న జీవిత భాగస్వామి లేకపోతేనే, ఆ పెళ్లి చట్టం ప్రకారం చెల్లుబాటు అవుతుంది.

ఇది ఎవరెవరికి వర్తిస్తుంది?

ఈ ఉమ్మడి పౌరస్మృతి బిల్లు కనుక ఆమోదం పొందితే, అది గుజరాత్? రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుంది. అంతేకాదు రాష్ట్రం వెలుపల నివసించే గుజరాతీలు కూడా దీని పరిధిలోకి వస్తారు. కానీ, ఇది షెడ్యూల్డ్ తెగలకు, రాజ్యాంగం ప్రకారం, సంప్రదాయ హక్కులకు రక్షణ కలిగి ఉన్న కొన్ని సమూహాలకు వర్తించదు.

**బిల్లులో ఏముంది?**

ఈ బిల్లు వివాహం, విడాకులు, కుటుంబ సంబంధిత విషయాల్లో ముఖ్యమైన మార్పులను తీసుకువస్తుంది.

ఇది వివాహ నమోదుతో పాటు, సహజీవనం చేసేవారి వివరాలను నమోదుచేయడం తప్పనిసరి చేస్తుంది. నమోదు చేసుకోని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

బలవంతపు పెళ్లి విషయంలో 7 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు.

7 రోజుల్లోపు వివాహం, విడాకుల వివరాలు నమోదు చేయకపోతే రూ.10వేలు జరిమానా విధిస్తారు.

కోర్టు వెలుపల తీసుకున్న విడాకులు చెల్లవు. ఒక వేళ అలా చేస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం.

సహజీవన సంబంధాలకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు, సెక్షన్? 384 కింద వాటి నమోదు తప్పనిసరి చేయనున్నారు.

మహిళల గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని, తండ్రి ఆస్తిలో కుమార్తెలకు కూడా, కొడుకుతో సమానమైన హక్కులు లభిస్తాయి.

నికాహ్? హలాల్ లాంటి అమానవీయ పద్ధతులకు ముగింపు పలకనున్నారు.

విమర్శలు ఈ యూసీసీ బిల్లు వల్ల గిరిజనులకు హాని కలుగుతుందని విపక్షాలు చేస్తున్న విమర్శలను ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తోసిపుచ్చారు. అయినప్పటికీ ఈ బిల్లుపై ఆ రాష్ట్రంలో రాజకీయ దుమారు చెలరేగుతోంది.

## ఎన్నికల్లో పోటీ చేయం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఎంఎన్?ఎం పార్టీ అధ్యక్షుడు, నటుడు కమల్ హాసన్ మంగళవారం? ప్రకటించారు. అయితే ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని స్పష్టం చేశారు. తాము డీఎంకే నేతృత్వంలోని కూటమి అభ్యర్థులందరికీ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇస్తామని వివరించారు. డీఎంకే తమకు కేటాయించిన సీట్ల సంఖ్య తమకు ఆమోదయోగ్యంగా లేదన్నారు. అంతేకాదు డీఎంకే పార్టీ గుర్తైన 'ఉదయించే సూర్యుడు'పై తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేయబోరని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం సీఎం స్టాలిన్?తో భేటీ అయిన తర్వాత, కమల్? హాసన్ ఈ కీలక ప్రకటన చేశారు. నేటి క్లిష్ట రాజకీయ పరిస్థితుల్లో, డీఎంకే మాకు ఇస్తామని వాగ్దానం చేసిన సీట్ల సంఖ్య మాకు ఆమోదయోగ్యం కాదు. అలాగే ఉదయించే సూర్యుడు గుర్తుపై మా అభ్యర్థులు పోటీ చేయాలన్న సూచన కూడా మా ఎంఎన్?ఎం సభ్యులకు గానీ, నాకు గానీ ఆమోదయోగ్యంగా లేదు. రాజకీయాల్లో ఎన్నిక అనేది కేవలం ఒక భాగం మాత్రమే. అదే అంతిమం కాదు. రాజకీయాల్లో ఎప్పుడూ ఫుల్?స్టాప్ అనేది ఉండదు. దేశ శ్రేయస్సు దృష్ట్యా, గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎంఎన్?ఎం పార్టీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలో చేరింది. కూటమి విజయం కోసం మేము చాలా శ్రమించాం. ఫలితంగా రాజ్యసభలో 'మక్కల్ నీది మయ్యం' గళం వినిపించింది. ఆనాటి నుంచి నేటి వరకు మా ధర్మాన్ని వీడకుండా, కూటమి విజయం కోసం కృషి చేస్తూనే ఉన్నాం." "2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం సీట్ల పంపకాలు జరిగాయి. అయితే ఈ విషయంలో సీఎం స్టాలిన్?, డీఎంకేలోని ఇతర నాయకులు, మా మీద ప్రేమ, గౌరవం, స్నేహపూర్వక ధోరణితో వ్యవహరించారు. కానీ మాకు తగిన సంఖ్యలో సీట్లు కేటాయించలేకపోయారు.

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నాం

పశ్చిమాసియా యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందన్నారు. పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన పరిస్థితులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రధాని మోదీ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

వర్తమాన సంక్షోభం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపింది. పశ్చిమాసియాలో జరిగిన నష్టం నుంచి తేరుకోవటానికి ప్రపంచానికి చాలా సమయం పట్టనుంది. భారత్‌పై తక్కువ ప్రభావం ఉండేలా నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రభావాలపై యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది. కరోన సమయంలో ఎంపవర్ గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లుగానే ఏడు గ్రూప్‌లను ఏర్పాటు చేశాం. ఈ గ్రూప్‌లు సప్లయి సరఫరా, పెట్రోల్, డీజిల్, ఫర్టిలైజర్, గ్యాస్, ధరల పెరుగుదల అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకునేలా పనిచేస్తాయి. ఎరువుల సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంది. ఈ పరీక్షా సమయాన్ని అధిగమించేందుకు రాష్ట్రాల తోడ్పాటు ఎంతో అవసరం. ఈ సంక్షోభ సమయంలో పేదలు, కార్మికులు, వలసదారులపై తీవ్రప్రభావం పడుతుంది. అందువల్ల పీఎం గరీభ్ కల్యాణ్ అన్న యోజన ప్రయోజనం సమయానికి అందించాలి. వలస ప్రజలు పనిచేసే చోటవారి ఇబ్బందులను దూరం చేసేందుకు రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఈ సమయంలో బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడేవారు యాక్టివ్ అవుతారు. ఇలాంటి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, దేశంలో ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోందని, ఆ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నామని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకొచ్చామని పేర్కొన్నారు.

"పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై మూడు వారాలకు పైగా గడిచింది. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీసింది. భారతదేశానికి కూడా ఆందోళనకరంగా మారింది. వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నాం. ముడిచమురు, ఎల్‌పీజీని దిగుమతి చేసుకుంటున్నాం. ప్రస్తుతం మనకు సరిపడా నిల్వలు ఉన్నాయి. ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు. మన నౌకలు సురక్షితంగా భారత్‌కు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గత 11 ఏళ్లలో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సుమారు 53 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి పెంచాం. ప్రస్తుతం 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఇంకా గత దశాబ్ద కాలంలో భారత రిఫైనరీ సామర్థ్యం కూడా వేగంగా పెరుగుతోంది. భారత్? వద్ద సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నాయని సభతో పాటు దేశమంతటికి చెబుతున్నాను."

"గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది భారతీయులు పనిచేస్తున్నారు. భారతీయుల జీవనోపాధికి రక్షణ కల్పించడం అత్యంత ఆందోళన కలిగించే అంశం. హర్మూజ్ జలసంధిలో అనేక నౌకలు చిక్కుకున్నాయి. నిలిచిపోయిన నౌకల్లో భారతీయ సిబ్బంది చాలామంది చిక్కుకున్నారు. క్లిష్ట సమయంలో అంతా ఒక్కటై చర్చించడం అత్యావశ్యకం. ఎంత క్లిష్టమైన సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. సమస్యకు చక్కని పరిష్కారమే కీలక అంశం. శాంతియుత పరిష్కారం వైపు అన్ని పక్షాలను కోరుతున్నాం. అన్ని సమస్యలకు ఏకైక పరిష్కారం చర్చలు, సంప్రదింపులు. యుద్ధం మొదలైన నాటి నుంచి రెండు విడతల్లో పశ్చిమాసియాలోని అనేక దేశాల అధినేతలతో ఫోన్?లో మాట్లాడాను. గల్ఫ్ దేశాలతో పాటు ఇరాన్?, ఇజ్రాయెల్?, అమెరికా దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నాం." అని నరేంద్ర మోదీ తెలిపారు.

"ఈ సమస్యకు వీలైనంత త్వరగా శాంతియుత పరిష్కారానికి అని రకాలుగా భారత్ ప్రయత్నిస్తోంది. ఇలాంటి సంక్షోభ సమయంలో దేశంలో పౌరులతో పాటు విదేశాల్లోని భారతీయులను సురక్షితంగా ఉంచడం మా ప్రథమ కర్తవ్యం. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 3.75లక్షల మందికి పైగా విదేశాల్లోని భారతీయులను సురక్షితంగా తీసుకువచ్చాం. ఒక్క ఇరాన్? నుంచే వెయ్యికి పైగా భారతీయ పౌరులు వచ్చారు. ఇందులో 700 మంది మెడిసిన చదువుతున్న యువత ఉన్నారు. మా దౌత్యం ద్వారా యుద్ధ పరిస్థితుల్లోనూ నౌకలు సురక్షితంగా వచ్చేలా ప్రయత్నాలు చేపట్టాం. చర్చల ద్వారానే సమస్య పరిష్కారానికి భారత్ కృషి చేస్తోంది." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## పురుషులకూ ఫ్రీ బస్సు ప్రయాణం
## రేషన్ కార్డుదారులకు రిఫ్రిజిరేటర్లు
## అన్నాడీఎంకే సంచలన హామీలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ విపక్ష అన్నాడీఎంకే పార్టీ సంచలన హామీలను ప్రకటించింది. తాము ఎన్నికల్లో గెలిస్తే, రైస్ రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ ఉచితంగా రిఫ్రిజిరేటర్లను పంపిణీ చేస్తామని వెల్లడించింది. మహిళలలాగే పురుషుల కోసం ఉచిత బస్సు ప్రయాణ స్కీంను అమల్లోకి తెస్తామని తెలిపింది. మంగళవారం చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో ఎన్నికల మేనిఫెస్టోను పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి విడుదల చేశారు. రైస్ కేటగిరీ రేషన్ కార్డులు ఉన్నవాళ్లకు ప్రతినెలా ఉచితంగా 1 కేజీ పప్పు, 1 లీటర్ వంటనూనెను కూడా అదనంగా ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. గృహిణుల ఇంటి పనిభారాన్ని తగ్గించే ఉద్దేశంతోనే ఉచితంగా రిఫ్రిజిరేటర్లను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఏటా 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు, జల్లికట్టు క్రీడను ఆడే క్రమంలో ఎవరైనా చనిపోతే బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అనే హామీలను తాము గతంలోనే ప్రకటించామని ఆయన గుర్తుచేశారు. మహిళలకు ప్రతినెలా రూ.2వేల ఆర్థికసాయం, రాష్ట్రంలోని 5 లక్షల మంది వర్కింగ్ ఉమెన్స్‌కు రూ.25వేల రాయితీతో అమ్మ టూవీలర్లు, విద్యార్థినులు బ్యాంకుల నుంచి తీసుకున్న విద్యా రుణాల మాఫీ, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల నెలవారీ పెన్షన్లు రూ.2వేలకు పెంపు, గ్రామీణ ఉపాధి పథకం పనిదినాలు 150 రోజులకు పెంపు, పన్నుభారం, ధరల మంటను తట్టుకునేందుకు ప్రతీ కుటుంబానికి రూ.10వేల వన్ టైం గ్రాంట్‌ను అందిస్తామనే హామీలను ఇంతకుముందే ప్రకటించామని కే పళనిస్వామి తెలిపారు. అమరులైన, దివ్యాంగులైన సైనికుల కుటుంబీకులను కారుణ్య నియామకాల్లో అవకాశాన్ని కల్పిస్తామన్నారు. కాగా, అన్నా డీఎంకే మేనిఫెస్టోలో దాదాపు 297 హామీలు ఉన్నాయి.

**కమీషన్, కలెక్షన్, కరప్షన్ నినాదాలతో డీఎంకే పాలన**

"కమీషన్, కలెక్షన్, కరప్షన్ అనే నినాదాలతో డీఎంకే ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోంది. దోపిడీ చేస్తోంది. గత ఐదేళ్ల డీఎంకే నిరంకుశ పాలనలో తమిళనాడు ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కీలుబొమ్మ లాంటి అసమర్థ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వల్ల రాష్ట్రం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. అమలు చేయడం సాధ్యం కాని హామీలను ఇచ్చి గత ఎన్నికల్లో డీఎంకే గెలిచింది. వాళ్లు ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చారు. డీఎంకే హయాంలో రాష్ట్రంలోని అన్ని శాఖలు, విభాగాల్లో అవినీతి, లంచగొండితనం బలంగా పాతుకుపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర నిరాశకు, ఆవేదనకు గురయ్యారు. పాలనా వైఫల్యం వల్ల శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. హత్యలు, దొంగతనాలు, మహిళలపై లైంగిక వేధింపులు, డ్రగ్స్ సప్లై పెరిగిపోయాయి. దీంతో తమిళనాడు తీవ్రంగా దెబ్బతింది. డీఎంకే పాలనలో విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను, తాగునీటి పన్ను, మురుగు నిర్వహణ పన్ను, ప్రొఫెషనల్ ట్యాక్స్, చెత్త ట్యాక్స్ వంటివన్నీ పెరిగాయి. నిత్యావసరాలు, నిర్మాణ రంగ మెటీరియల్స్ ధరలు పెరిగాయి" అని ఇంగ్లిష్, తమిళ భాషల్లో విడుదల చేసిన అన్నాడీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తావించారు. అన్నా డీఎంకే దిగ్గజ నాయకురాలు, దివంగత సీఎం జయలలిత కూడా గతంలో ఇదే విధమైన జనాకర్షక హామీలతో జనం మనసులను గెల్చుకున్నారు. 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉచిత ఫ్యాన్లు, ఉచిత మిక్సీలు, ఉచిత గ్రైండర్లు వంటి హామీలను అన్నా డీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలో జయలలిత చేర్చారు.

# అసెంబ్లీల్లో మాటల యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.

'కేంద్ర బడ్జెట్‌లో కనీసం ఏం ఇచ్చారు ఈ విషయం చెప్పండి. తాజాగా ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి ఏం ఇచ్చారు. అదే విధంగా ఒక్క జాతీయ హోదా కూడా ఈ పన్నెండు ఏళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు. విభజన హామీలకు సంబంధించి కానీ, 2014 నుంచి ఉన్న బకాయిలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. దీనిపై వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది"

**ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదు**



తాము ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని మంత్రి వివరించారు. బీజేపీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్? ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, లీటర్ పెట్రోల్ రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ధరలను ఇష్టారాజ్యంగా పెంచారని మండిపడ్డారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలను ప్రారంభించారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అయినా కూడా ఎగతాళి చేయడం మీకే చెల్లిందని ఎద్దేవా చేశారు.

**బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి కౌంటర్**

అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రపంచ దేశాలు మోకరిల్లి మహాత్మాగాంధీకి దండం పెడుతున్నాయని, అంతటి గొప్ప వ్యక్తి గాంధీజీని చంపిన గాడ్సేను పొగిడితే ఏట్లా? అని ప్రశ్నించారు. గాంధీజీని చంపిన గాడ్సే గొప్పవాడు ఎలా అవుతాడో బీజేపీ నేతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించన సర్దార్ వల్లభాయి పటేల్ గురించి బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.

# నిప్పుపై నిగ్గు తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

సిఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు... ఇప్పుడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను దష్టిలో పెట్టుకుని కుట్ర కోణం ఉందా అనే విషయం కూడా విశ్లేషించి వాస్తవాలు బయటకు తీయాలన్నారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద నిర్మాణ సంస్థకు చెందిన పైపులు గత రాత్రి దగ్ధం అయిన ఘటనపై సచివాలయంలోని తన చాంబర్‌లో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ కుమార్ లడ్డాలతో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమద ఘటన గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏ సమయంలో ప్రమాదం జరిగింది... ఎన్నింటికి అగ్నిప్రమాదంపై ఫైరింజన్‌కు కాల్ వచ్చింది అనే విషయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ప్రమాద స్థలంలో అంత త్వరగా మంటలు వ్యాపించడానికి కారణాలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ద్వారా ఘటనకు కారణాలను కనిపెట్టాలని సిఎం సూచించారు. రాజధానిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కోట్ల విలువైన సామగ్రి రాజధాని ప్రాంతంలో నిల్వచేసి పెట్టారు. పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి... ఇలాంటి సమయంలో జరుగుతున్న ఘటన వల్ల అనవసరమైన అడ్డంకులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజధాని ప్రాంతంలో, పనులు జరుగతున్న దగ్గర అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలి. ప్రతి నిర్మాణ సంస్థ తమ సామగ్రి నిల్వ చేసుకునే యార్డులో సిసి కెమేరాలు తప్పక ఏర్పాటు చేయాలి. అదే విధంగా సామగ్రి నిల్వ కేంద్రాల వద్ద వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. డ్రోన్ కెమేరాలు ద్వారా ఆయా ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలి. తమ సామగ్రి ఉన్న యార్డుల వద్ద తగిన భద్రత ఏర్పాటు చేసుకోవడంతో పాటు, భద్రతా చర్యలు చేపట్టడంపై కూడా నిర్మాణ సంస్థలు దష్టి పెట్టాలి. అలాగే అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలి. వారి రాకపోకలను కూడా గమనించాలి. అనుమానితులు ఉంటే ప్రశ్నించాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. వరుస ఘటనలో అలజడి సష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నట్టు తేలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ వద్దని... కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.



# ఏపీ పర్యాటక ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో సీఎంతో జరిగిన మీటింగ్ వివరాలు, దిశానిర్దేశం చేసిన అంశాలు, నూతన పెట్టుబడులు, హోటల్స్, హాస్పిటాలిటీ, ఎస్ఐపీబీ లో ఆమోదం పొందిన ప్రాజెక్టు వివరాలు,హోమ్‌స్టేల పురోగతి, కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి, పర్యాటక ప్రాంతాలకు కల్పిస్తున్న ప్రచారంపై చర్చించారు. గోదావరి పుష్కరాల లోపే 'అఖండ గోదావరి' ప్రాజెక్టును పూర్తి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. పర్యాటకుల సంఖ్యను పెంచేలా వినూత్న నిర్ణయాలు తీసుకోవాలని, బాధ్యతాయుత పర్యాటకానికి పెద్దపీట వేయాలని, క్రియేటివ్ ఎకానమీ డెవలప్ మెంట్ దిశగా చర్యలుండాలని అధికారులకు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంకు ముందు ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పో--2026 వేదికగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన నేపథ్యంలో సంబంధిత ప్రతినిధులు రామ్ ప్రకాష్ మహేశ్వరీ, అంకుర్ మహేశ్వరిలు మంత్రి దుర్గేష్ ను ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులతో కలిసి విశాఖ వీఎంఆర్డీఏ పరిధిలో దాదాపు రూ.100 కోట్లతో ఏర్పాటు చేయబోయే అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ కు అనువైన స్థలాలు గుర్తించామని మంత్రికి వారు వివరించారు. అనతి కాలంలోనే తమకు పర్యాటక శాఖ అధికారులు అందించిన మార్గదర్శకత్వంపై వారు సంతప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగంపై ప్రత్యేక దష్టి వహించారని, త్వరితగతిన అనుమతులు మంజూరు చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధమని మంత్రి దుర్గేష్ కు వారికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పర్యాటక శాఖ ఈడీలు పద్మావతి, శేషగిరిరావు, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మా రాణి సీలా, ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సత్యప్రభ, పర్యాటక శాఖ అధికారులు లెజ్వంతి, నాంచారయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అందుకే సీట్ల కోసం రాజీపడ్డా

నియోజకవర్గాల పునర్విభజనతో జనసేనకు అవకాశాలు మరింతగా పెరుగుతాయని జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. అలానే నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించారు. దేశవ్యాప్తంగా 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను పవన్ స్వాగతించారు. 2024 ఎన్నికల్లో అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపటం కోసం సీట్ల విషయంలో రాజీపడాల్సి వచ్చిందని తెలిపారు. కూటమి కోసం అప్పుడు తగ్గినా ఈసారి నియోజకవర్గాల పునర్విభజన రూపంలో మంచి అవకాశం ఉంటుందని పార్టీ ఎమ్మెల్యేలతో చెప్పినట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సమస్యల గురించి చర్చించారు. అక్కడ కూటమి పార్టీల నేతలతో సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. జనసేన పార్టీ బలోపేతం కోసం జిల్లా, మండల స్థాయి కమిటీల విషయంపై సమావేశంలో చర్చించారు. అదే విధంగా సభ్యత్వ నమోదుపైన పవన్ కల్యాణ్ సమీక్షించారు. సభ్యత్వ నమోదు బాగా జరిగిందని గతేడాది కంటే సభ్యులు పెరిగారని పవన్ అన్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీలో 15 లక్షల మేర సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ నమోదు గడువును మరికొన్ని రోజులు పెంచడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తో పాటు ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొన్నారు.

**గిరిజనుల మధ్య పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

కాగా ఇటీవల జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అల్లూరి జిల్లాలో గిరిజనుల మధ్య నిర్వహించారు. వారికి మరింత దగ్గర అవ్వాలనే క్రమంలో గిరిజనుల చెంతకు వచ్చారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారులు పరిశీలనతో గిరిపుత్రుల బాగోగులు తెలుసుకునేందుకు ఆయన అల్లూరి జిల్లాలో పర్యటించారు. మ్నుందుగా అల్లూరి జిల్లా ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన పయనమైన పవన్ కల్యాణ్ మార్గమధ్యలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఓనూరు జంక్షన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## విజయవాడకు మూడు గంటల్లో చేరే విధంగా రహదారి నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి

ఉన్నాయని, రోడ్డు దాటాలి అంటే ఇబ్బంది పడుతున్నారని, అనేక మంది ప్రమాదానికి గురవుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. తుక్కుగూడ నుంచి శ్రీశైలం వెళ్లే రహదారిని ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించాలని కోరారు. శ్రీశైలం జాతీయ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. తాండూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుద్దారం, నాగులపల్లి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.

**ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి**

పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారని గుర్తు చేశారు. మంజూరు అయితే చేయించారని కానీ పనులు ఎప్పటి వరకు ప్రారంభిస్తారనేది మంత్రి సమాధానం చెప్పాలని అడిగారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రభుత్వం చొరవ తీసుకుని మత సంప్రదాయాలకు అనుగుణంగా మరొక్క చోట స్థలాలు కేటాయిస్తే, ట్రాఫిక్ రద్దీ తగ్గించవచ్చని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

**తెలంగాణలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యం**

హైదరాబాద్ జంట నగరాల రోడ్లపైనే సభ్యులు మాట్లాడారని, నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 65 కాలనీలు అక్కడ ఉన్నాయని, దాదాపు 12 లక్షల మంది ఉన్నారని అన్నారు. నాగపూర్ తరహాలో డబుల్ డెక్కర్ రోడ్డు కావాలని నితిన్ గడ్కరీని కోరినట్లు చెప్పారు. డబుల్ డెక్కర్ రోడ్డు ప్రపోజల్స్ పంపడం జరిగిందని మూడు, నాలుగు నెలల్లో మంజూరు చేయించుకుని, ఆరు నెలల్లో పనులు ప్రారంభించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏపీలోని విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా 6 లైన్ రోడ్?తో పాటు డబుల్ డెక్కర్ రోడ్డు మంజూరు చేయించుకున్నామని వివరించారు. "డబుల్ డెక్కర్ రోడ్డు కోసం కేంద్రానికి లేఖ రాశాం. వారు కూడా అనుమతి ఇచ్చారు. ఆ రోడ్డు వస్తే ట్రాఫిక్ సమస్య ఉండదు. హయత్ నగర్? పరిధిలో కాలనీ ప్రజలకు కూడా ఇబ్బందులు ఉండవు. ఆరు వరుసల రోడ్డు, డబుల్ డెక్కర్ రోడ్డు పూర్తైతే 2, 3 గంటల్లో విజయవాడకు చేరుకోవచ్చు. ఈ రోడ్డు తొందరగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం"– కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి

## ఆలాంటి తప్పు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అనుకోను

హైదరాబాద్: నియోజకవర్గాల డిలిమిటేషన్‌ను స్వాగతిస్తున్నామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. డిలిమిటేషన్ అనేది ఎప్పుడో జరగాలని, ఇప్పటికే ఆలస్యమైందన్నారు. ఏపీ విభజన చట్టంలోనే నియోజకవర్గ పునర్విభజన హామీ ఉందన్నారు కేటీఆర్. ఈ మేరకు మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. 'పార్లమెంట్‌లో దక్షిణాదికి 24 శాతం ప్రాతినిధ్యం ఉంది. దానిని యథావిధిగా కొనసాగించాలి. కేంద్రం దక్షిణానికి అన్యాయం చేస్తుందని నేను అనుకోను. దక్షిణాది కుటుంబ నియంత్రణను బాగా పాటించింది. కుటుంబ నియంత్రణ పాటించని వారికి నజరానా.. పాటించిన వారికి జురుమానా అంటే కుదురదు. ఆలాంటి తప్పు ప్రభుత్వం చేస్తుందని అనుకోను. డీలిమిటేషన్ జరిగితే ప్రజలకు సేవ చేసే అవకాశం ఎక్కువ మందికి వస్తుంది. అశ్వారావుపేటలో ఒక లక్షా 30వేల ఓట్లు ఉంటే.. శేరిలింగంపల్లిలో 9లక్షల ఓట్లు ఉన్నాయి. డిలిమిటేషన్‌తో ఈ వ్యత్యాసం పోతుంది' అని అన్నారు కేటీఆర్ ఇక ఫార్ములా రేస్ కేసు గురించి కేటీఆర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల డైవర్షన్ కోసమే ఈ ఫార్ములా కేసు. చార్జ్‌షీట్. ప్రజల దృష్టిని మరల్చడానికి చార్జ్‌షీట్ వ్యవహారం. ఫార్ములా ఈ–రేసింగ్ కేసు లొట్టపీస్ కేసు. నేను మొదటి నుంచి చెప్తొన్న.. ఇది లొట్ట పీస్ కేసు. న్యాయస్థానాల్లో ఫార్ములా ఈ –రేసు కేసు నిలబడదు. ఈకేసులో ఎవరికైతే లబ్ధి జరిగిందని చెప్తున్నారో.. వారితో రేవంత్ దావోస్ లో మంతనాలు జరిపారు. కక్ష ఉంటే నామీద తీర్చుకోండి. అధికారులను ఎందుకు బలి చేస్తున్నారు?, డబ్బులు చెల్లింపుపై నేనే మంత్రిగా నిర్ణయం తీసుకున్నాను. దమ్ముంటే నామీద చర్యలు తీసుకోవాలి. ఎక్కడా డబ్బులు దారి మళ్ళలేదు. తప్పు జరగలేదు. బ్యాంక్ టు బ్యాంక్ ట్రాన్సక్షన్ జరిగింది. అరెస్టల గుంరించి రేవంత్ రెండేళ్ళుగా చెప్తూనే ఉన్నారు. రిమాండ్‌కు పంపేది కోర్టులు.. రేవంత్ రెడ్డి కాదు' అని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో పలు బంకుల్లో పెట్రోల్ లేదని బోర్డులు

హైదరాబాద్ పరిధిలో పలు బంకుల్లో పెట్రోల్ లేదని బోర్డులు దర్శనమిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా అంబర్?పేటలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. అంబర్?పేటలోని పలు పెట్రోల్ బంకుల్లో ఓన్లీ డిజైన్, పెట్రోల్ లేదని బోర్డు దర్శనమిచ్చాయి. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ల దగ్గర ఆటో డ్రైవర్ల నిరీక్షణ చేశారు. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ నిర్వహకులు గ్యాస్ ఎప్పుడు వస్తుందో తమకు తెలియదని, గ్యాస్ వచ్చినప్పుడు ఫిల్ చేస్తామని చెప్తున్నారు. ఇల్లు గడవడం లేదంటూ ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కిలో మీటర్ మేర ఆటోల లైన్**

పాతబస్తీలో అనేక పెట్రోల్ పంపులు, గ్యాస్ పంపులు మూసివేయబడ్డాయి. పెట్రోల్, గ్యాస్ పంపులపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గ్యాస్ కోసం 8 గంటలుగా ఆటో డ్రైవర్లు ఎదురుచూస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్?పురా, మీర్ అలం, హస్సన్ నగర్, చంపాపేట్, సంతోష్ నగర్ ప్రాంతాల్లోని పలు పెట్రోల్ బంకులు బంద్ అయ్యాయి. పెట్రోల్ లేదు అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్ దొరకదన్న పుకార్లతో పాతబస్తీలో చాలాచోట్ల క్యాన్లలో తీసుకెళ్లడం కనిపించింది. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ల దగ్గర కిలో మీటర్ మేర ఆటోల లైన్ ఉంది. ఈ ఘటనలపై తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ స్పందించింది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్ – ఎల్?పీజీ కొరత ఏ మాత్రం లేదని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేస్తోంది. అన్ని ఆయిల్ రిఫైనరీల నుంచి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా యంత్రాంగం పూర్తిగా, సక్రమంగా పని చేస్తోంది. అన్ని జిల్లాల్లోని ప్రజల రోజువారీ అవసరాలను తీర్చడానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని పెట్రోల్ బంకుల్లో పొడవైన క్యూలు, తాత్కాలికంగా "నో స్టాక్" బోర్డులు కనిపించడానికి ప్రధాన కారణం తప్పుడు వదంతుల వల్ల ప్రజలు భయపడి అకస్మాత్తుగా ఇంధనం కొనుగోలు చేయడానికి ఎగబడటమేనని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

**డీలర్లకు చిన్నపాటి తాత్కాలిక సమస్యలు**

డిపోల్లో తగినంత ఇంధనం ఉన్నప్పటికీ, ప్రజలు అనవసరంగా తమ వాహనాల ట్యాంకులు పూర్తిగా నింపుకోవడానికి పరుగులు తీయడం వల్లే ఈ కృత్రిమ కొరత ఏర్పడుతోందని ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ప్రస్తావించింది. అంతే కాకుండా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) ముందస్తు చెల్లింపు విధానాల్లో మాత్రమే చేసిన కొన్ని మార్పుల వల్ల స్థానిక డీలర్లకు చిన్నపాటి తాత్కాలిక సమస్యలు ఎదురయ్యాయి. ఇది కేవలం అంతర్గత పరిపాలన పరమైన విషయం మాత్రమే తప్ప సరఫరాలో ఏం లోపం కాదని పేర్కొంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ పరిస్థితి చక్కదిద్ది అందరికీ సమానంగా ఇంధనం అందేలా చూడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పెట్రోలియం సంస్థలు, పోలీసు శాఖతో కలిసి పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇంధనం అక్రమంగా నిల్వ చేసినా, బ్లాక్ మార్కెట్ చేసినా లేదా గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లు వాణిజ్య – కమర్షియల్ అవసరాలకు అక్రమంగా మళ్లించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని, భయాందోళనలతో అనవసరంగా ఇంధనం కొనుగోలు చేయవద్దని ప్రభుత్వం కోరుతోంది.

# సంపాదకీయం

## డబ్బు కడుతున్నా డేటా మాయం

రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా ప్రస్తావించే ప్రతి అంశం సగటు భారతీయుడు ఆలోచనలకూ చాలా దెగ్గరగా ఉంటుంది. ఇప్పటి అనేక అంశాలపై రాజ్యసభలో ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇక తాజాగా ఆయన రోజువారీ డేటా లిమిట్స్‌తో వచ్చే మొబైల్ రీచార్జ్ ప్లాన్లపై చర్చించారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం చాలా టెలికాం సంస్థలు భారీగా డేటా ఇస్తున్నాయి వంటి రోజువారీ డేటా పరిమితులను అందిస్తున్నాయి. అయితే వినియోగదారులు పూర్తిగా డేటా ఉపయోగించకపోతే, మిగిలిన డేటా అర్ధరాత్రి తర్వాత పూర్తిగా రద్దవుతోంది. ఉదాహరణకు, 2ఈః ప్లాన్ తీసుకున్న వినియోగదారు 1.5ఈః మాత్రమే వాడితే, మిగిలిన 0.5ఈః డేటా పూర్తిగా పోతుంది. దీనికి రిఫండ్ లేదా రోల్‌ఓవర్ వంటి అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటి ఆధునిక యుగంలో మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో, ఇంటర్నెట్ కూడా అంతే అవసరం. అయితే వినియోగదారులు డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన మొబైల్ డేటా, నిర్ణీత గడువులోగా వాడకపోతే వృథాగా పోతుంది. దీనిపై రాజ్యసభలో చర్చ జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతూ టెలికాం కంపెనీల ప్రస్తుత విధానాల్లో మార్పులు రావాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఆయన పలు కీలక సంస్కరణలను ప్రతిపాదించారు. ప్రస్తుతం టెలికాం రంగంలో ఉన్న అతి పెద్ద లోపాన్ని రాఘవ్ చద్దా సభ దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారులు ప్రతిరోజూ నిర్దిష్ట డేటా పరిమితి కోసం ముందుగానే డబ్బులు చెల్లిస్తున్నారు. ఉదాహరణకు ఒక వినియోగదారు రోజుకు 2జీబీ డేటా ప్లాన్ తీసుకుంటే,, అందులో కేవలం 1.5 జీబీ మాత్రమే వాడితే, మిగిలిన 0.5జీ డేటా అర్ధరాత్రి దాటగానే ఎక్స్‌పైర్ అయిపోతుంది. వినియోగదారుడు ఇప్పటికే ఆ జేటా కోసం డబ్బు చెల్లించాడు. అలాంటప్పుడు అది వృథా కావడం లేదా వెనక్కి తీసుకోవడం బాగా లేదు అని చద్దా స్పష్టం చేశారు. ఇది ఏదో అనుకోకుండా జరుగుతున్న పొరపాటు కాదని, టెలికాం కంపెనీలు కావాలనే అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానమని ఆయన మండిపడ్డారు. దీని వల్ల వినియోగదారులు తాము పూర్తిగా వాడుకోలేని సామర్థ్యం కోసం పదే పదే డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెలికాం వినియోగదారుల హక్కులను కాపాడేందుకు రాఘవ చద్దా ప్రధానంగా మూడు ప్రతిపాదనలు తీసుకొచ్చారు.ప్రస్తుత పద్ధతిలో మిగిలిపోయిన డేటా మరుసటి రోజుకు కలవదు. అలా కాకుండా ఒక రోజు మిగిలిపోయిన డేటాను మరుసటి రోజు కోటాకు జోడించలా అన్ని టెలికాం సంస్థలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీని వల్ల వినియోగదారులు తాము కొనుగోలు చేసిన ప్రతి డేటాను సద్వినియోగం చేసుకోనే వీలు ఉంటుంది. కొంతమంది వినియోగదారులు నిరంతరం తమ డేటా పూర్తిగా వాడలేపోతుంటారు. అటువంటి వారి విషంలో, నెల చివరన మిగిలిపోయిన డేటాను లెక్కించి, దాని విలువను బట్టి తదుపరి నెల రీఛార్జ్ మొత్తం తగ్గింపు ఇవ్వాలని చద్దా ప్రతిపాదించారు. ఇది వినియోగదారుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అన్నారు. డేటా బదిలీ అవకాశం: డేటాను వినియోగదారుడి డిజిటల్ ఆస్తిగా భావించాలని రాఘవ్ చద్దా ఒక వినూత్న ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. మనం బ్యాంకు నుంచి డబ్బులను ఇతరులకు పంపినట్టుగానే మన దగ్గర మిగిలిపోయిన డేటాను స్నేహితులకు, లేదా బంధువులకు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉండాలని కోరారు. భారత్ డిజిటల్ ఇండియా దిశగా వేగంగా అడుగులు వేస్తున్న టైంలో డిజిటల్ సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని అదే సమయంలో అవి పారదర్శకంగా ఉండాలని చద్దా పేర్కొన్నారు. మీరు ఒక వస్తువు కోసం డబ్బు చెల్లిస్తే అది మీ ఆస్తి అవుతుంది. అది వాడినా వాడకపోయినా మీకే చెందాలి. డేటా విషయంలో కూడా ఇదే సూత్రం వర్తించాలి అన్నారు. కేవలం డేటా మాయమైపోవడం వల్ల టెలికాం కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలను గడిస్తున్నాయని, ఇది వినియోగదారులను వంచించడమేనని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని, వినియోగదారులకు అనుకూలమైన టెలికాం విధానాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభలో పేర్కొన్నారు. వాడని డేటాకు సర్దుబాటు:వినియోగదారులు నిరంతరం తక్కువ డేటా వాడితే, మిగిలిన డేటా విలువను తదుపరి రీఛార్జ్‌లో తగ్గింపు రూపంలో ఇవ్వాలని సూచించారు.వాడని డేటాను కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు పంపుకునే విధానం ఉండాలని పేర్కొన్నారు. డేటాను వినియోగదారుల "డిజిటల్ ఆస్తి"గా పరిగణించాలి అన్నారు

# రిటైర్మెంట్ హక్కులకు హైకోర్టు రక్షణ కవచం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల విషయంలో నెలకొన్న జాప్యం, నిర్లక్ష్యం, పరిపాలనా లోపాలపై రాష్ట్ర హైకోర్టు గట్టిగా స్పందించడం ఇటీవలి కాలంలో పరిపాలనా వ్యవస్థపై పెద్ద చర్చకు దారి తీసింది. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ జీవితాంతం ప్రభుత్వానికి సేవలందించిన తర్వాత, వారికి రావాల్సిన గ్రాట్యుటీ, పింఛన్, కమ్యూటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి బకాయిలు నెలలు, కొన్ని సందర్భాల్లో సంవత్సరాలపాటు పెండింగ్‌లో ఉండడం ఒక తీవ్రమైన సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో, ఏప్రిల్ 9లోగా అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం ప్రాధాన్యంగా మారింది. ఈ కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే, రాష్ట్రంలోని పలు శాఖలకు చెందిన పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమకు రావాల్సిన బకాయిలు చెల్లించక పోవడంతో కోర్టును ఆశ్రయించడం ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, రెవెన్యూ, పోలీస్ శాఖల నుంచి రిటైర్ అయిన ఉద్యోగులు ఈ సమస్యను తీవ్రంగా ప్రస్తావించారు. కొందరికి 6 నెలలు, మరికొందరికి 1?2 సంవత్సరాలపాటు కూడా బకాయిలు అందకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాదించారు. ఈ నేపథ్యంలో దాఖలైన పిటిషన్లను విచారించిన హైకోర్టు, ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు తన పరిశీలనలో ఒక కీలకమైన అంశాన్ని ప్రస్తావించింది. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు, దయాధర్మం కాదు. పదవీ విరమణ పొందిన వెంటనే బకాయిలు చెల్లించడం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు గత తీర్పులను కూడా ఉటంకిస్తూ, పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం రాజ్యాంగంలోని హక్కులను ఉల్లంఘించడమేనని పేర్కొంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న ఉద్యోగులు తమ జీవితావసరాలకు ఈ నిధులపై ఆధారపడతారని, ఆలస్యం చేయడం వారి గౌరవాన్ని దెబ్బతీస్తుందని కోర్టు అభిప్రాయ పడింది. గణాంకాలను పరిశీలిస్తే, రాష్ట్రంలో ప్రతి ఏడాది సుమారు 60 వేల నుండి 80 వేల వరకు ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నారు.



వీరిలో కనీసం 30?40 శాతం మంది రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల్లో ఆలస్యం ఎదుర్కొంటున్నట్లు అంచనా. ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం, ఖజానా లోటు, ప్రాధాన్యతల మార్పు వంటి కారణాలతో ఈ చెల్లింపులు వాయిదా పడుతున్నాయి. ఒక అంచనా ప్రకారం, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొత్తం విలువ వేల కోట్ల రూపాయలకు చేరుకుంటోంది. ఇందులో గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, డిఎ బకాయిలు ముఖ్యమైనవి. హైకోర్టు ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, "ఉద్యోగి సేవలు తీసుకున్న తర్వాత, అతనికి రావాల్సిన న్యాయబద్ధమైన హక్కులను ఎందుకు నిలిపివేస్తున్నారు?" అని నిలదీసింది. ప్రభుత్వం తరఫున న్యాయవాదులు ఆర్థిక ఇబ్బందులను కారణంగా చూపించినప్పటికీ, కోర్టు దానిని సరైన సమాధానంగా అంగీకరించలేదు. ప్రజల సేవల కోసం పని చేసిన ఉద్యోగులకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా ఉండాలని పేర్కొంది. అంతేకాకుండా, ఈ చెల్లింపులను ఏప్రిల్ 9లోగా పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించడం ద్వారా పరిపాలనా యంత్రాంగంపై ఒత్తిడి పెంచింది. ఈ ఆదేశాల ప్రభావం పరిపాలనా వ్యవస్థపై గణనీయంగా పడే అవకాశం ఉంది. మొదటిగా, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉంటుంది. రెండవది, భవిష్యత్తులో ఇలాంటి జాప్యాలు జరగకుండా ఆర్థిక ప్రణాళికను మెరుగుపరచాల్సి ఉంటుంది. మూడవది, డిజిటల్ పద్ధతుల్లో పింఛన్ ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడం, బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడం అవసరం అవుతుంది. ఇక ఉద్యోగుల కోణంలో చూస్తే, ఈ తీర్పు వారికి ఒక నైతిక బలం ఇచ్చింది. కోర్టు జోక్యం వల్ల తమ సమస్యలు పరిష్కారం దిశగా వెళ్లే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు. ఉద్యోగ సంఘాలు కూడా ఈ తీర్పును స్వాగతిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. కొన్ని సంఘాలు ఇప్పటికే పెండింగ్ బకాయిలపై వడ్డీ చెల్లించాలని కూడా కోరుతున్నాయి. అయితే, ప్రభుత్వానికి ఇది ఒక ఆర్థిక సవాలు కూడా. పెద్ద మొత్తంలో నిధులు తక్షణం సమీకరించడం, ఇతర అభివృద్ధి పనులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయినప్పటికీ, హైకోర్టు ఆదేశాలు చట్టబద్ధంగా అమలు చేయాల్సిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం బడ్జెట్ పునర్వ్యవస్థీకరణ, అప్పుల సమీకరణ, ఖర్చుల నియంత్రణ వంటి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఇది కేవలం ఒక చట్టపరమైన అంశం మాత్రమే కాదు, పరిపాలనా నైతికతకు సంబంధించిన విషయం కూడా. ఉద్యోగుల సేవలను గౌరవించడం, వారికి సమయానికి హక్కులను అందించడం మంచి పాలనకు సూచిక. ఈ సంఘటన ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. మొత్తం మీద, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఒక మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఇది ఉద్యోగుల హక్కులను రక్షించడమే కాకుండా, పరిపాలనా వ్యవస్థలో బాధ్యతను పెంపొందించే దిశగా ఒక కీలకమైన అడుగు. ప్రభుత్వం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణతో పాటు పారదర్శక విధానాలను అమలు చేస్తే, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు తగ్గే అవకాశం ఉంది.

# విద్యకు కేటాయింపులు పెరిగాయా!

ఒక సమాజం సాధించే ప్రగతికి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అనేది పునాది వంటిది. విద్య కేవలం అక్షరాస్యతను పెంచడమే కాకుండా, వివక్షణ జ్ఞానాన్ని అందించి మనిషిని సామాజిక బాధ్యత కలిగిన పౌరుడిగా తీర్చిదిద్దుతుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడంద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. పేదరికాన్ని నిర్మూలించడానికి విద్య అతిపెద్ద ఆయుధం. మూఢ నమ్మకాలను తొలగించి, లింగ వివక్షలేని సమానత్వ సమాజాన్ని నిర్మించడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుంది. వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో కొత్త పరిశోధనలకు, అద్భుతమైన ఆవిష్కరణలకు విద్యాక్షేత్రాలే వేదికలు. క్రమశిక్షణ, నైతిక విలువలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, క్లిష్ట పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకునేలా చేస్తుంది. విద్యా రంగం అభివృద్ధి చెందాలంటే బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయించాలని దశాబ్దాలుగా అనేక కమిషన్లు, జాతీయ విద్యా విధానాలు సిఫార్సు చేస్తూనే ఉన్నాయి. కొఠారి కమిషన్ (1964 -66) దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో కనీసం 6% విద్యకు కేటాయించాలని సిఫార్సు చేసింది. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి2020) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి విద్యా రంగానికి చేసే ప్రభుత్వ వ్యయాన్ని జిడిపిలో 6% కి చేర్చాలని స్పష్టంగా పేర్కొంది. ఇటీవల తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికలో రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 18% నిధులను విద్యా రంగానికి కేటాయించాలని ప్రతిపాదించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుండి నేటి వరకు విద్యా బడ్జెట్ కేటాయింపులు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. 2014- 15లో రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది బడ్జెట్‌లో విద్యకు అత్యధికంగా 10.89% కేటాయించారు. అయితే, ఆ తర్వాత ఏళ్లలో ఈ శాతం క్రమంగా తగ్గుతూ వచ్చింది. 2023 -24 నాటికి ఇది 6.5% కనిష్ట స్థాయికి చేరుకుంది. గత రెండేళ్లుగా కేటాయింపుల్లో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. 2024- 25లో 7.7%, 2025- 26లో 7.9% నిధులు కేటాయించారు. తాజాగా 2026- 27 బడ్జెట్‌లో రూ. 26,674 కోట్లను (8.22%) కేటాయించడం గమనార్హం.

గత దశాబ్దకాలంలో మొత్తం బడ్జెట్ పరిమాణం సుమారు 200% పెరిగినప్పటికీ, విద్యారంగ కేటాయింపులు మాత్రం దాదాపు 126% మాత్రమే పెరిగాయి. 2026 -27 తెలంగాణ బడ్జెట్‌లో విద్యాశాఖకు చేసిన కేటాయింపులు, విద్యా ప్రాధాన్యతకు తగినట్లు ఉన్నాయా లేదా అనే అంశంపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం దీనిని 'విద్యా బడ్జెట్'గా అభివర్ణిస్తుండగా, క్షేత్రస్థాయి పరిస్థితులు వేరేలా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే కేటాయింపులు రూ. 26,674 కోట్లకు పెరిగాయి. ఇది గత బడ్జెట్ కంటే దాదాపు 15% ఎక్కువ. ఉస్మానియా వంటి పురాతన యూనివర్సిటీలకు, మహిళా యూనివర్సిటీలకు భారీగా నిధులు కేటాయించడం శుభపరిణామం. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, 'ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యం కనిపిస్తోంది. కానీ మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో విద్య వాటా కేవలం 8.22% మాత్రమే. కొత్త భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తున్నప్పటికీ, ఇప్పటికే ఉన్న వేల సంఖ్యలోని జిల్లా పరిషత్ (జడ్‌పిహెచ్ఎస్), ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు (మరుగుదొడ్లు, తాగునీరు) కల్పించడానికి కేటాయింపులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. రాష్ట్రంలో వేల సంఖ్య లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డిఎస్సీ ద్వారా కొత్త నియామకాలు, కాంట్రాక్ట్ టీచర్ల క్రమబద్ధీకరణ వంటి అంశాలకు ఈ బడ్జెట్‌లో స్పష్టమైన ఆర్థిక భరోసా కనిపించడం లేదు. తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికలో సూచించిన అంశాలకు, ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులకు మధ్య పెద్ద వ్యత్యాసం ఉంది. కమిషన్ కోరినది 18% బడ్జెట్ వాటా. అయితే ప్రభుత్వం ఇచ్చింది 8.22% బడ్జెట్ వాటా మాత్రమే. ప్రభుత్వం విద్యపై 'దృష్టి' పెట్టిందన్నది వాస్తవం. కానీ అది 'పూర్తి స్థాయి ప్రాధాన్యత'గా మారలేదు. కేటాయింపులు పెరిగినప్పటికీ, అవి పెరిగిన అవసరాలకు సరిపోవు. ముఖ్యంగా సామాన్య విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరిన్ని నిధులు అవసరం. తెలంగాణ (8.23%)తో పోలిస్తే దేశంలోని పలు రాష్ట్రాలు విద్యకు తమ బడ్జెట్‌లో చాలా ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రధానంగా ఢిల్లీ ప్రభుత్వం తన మొత్తం బడ్జెట్‌లో సుమారు 22% నుండి 25% నిధులను కేటాయిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోంది. బీహార్: 18% -19%, ఛత్తీస్‌గఢ్: 18%, అసోం: 15%16%, ఆంధ్రప్రదేశ్: 12% 13% నిధులను కేటాయిస్తున్నాయి. చాలా రాష్ట్రాలు సగటున 14% నుండి 15% వరకు కేటాయిస్తుండగా, తెలంగాణ కేటాయింపులు జాతీయ సగటు కంటే తక్కువగా ఉండటం గమనార్హం. ఢిల్లీ వంటి రాష్ట్రాలు మౌలిక వసతులు, ఉపాధ్యాయ శిక్షణపై పెట్టిన పెట్టుబడి వల్ల అక్కడి ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. దేశవ్యాప్త సగటు ప్రస్తుతం జిడిపిలో 4.1% - 4.6% మధ్య ఉండగా, తెలంగాణలో ఇది ఇంకా తక్కువగానే ఉంది. ప్రస్తుత ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర బడ్జెట్‌లో 15% నిధులను విద్యకు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. అయితే, ప్రస్తుత కేటాయింపు (8.23%) ఆ హామీలో సగం మాత్రమే. విద్యారంగ కేటాయింపులు ఖర్చు కాదు, భవిష్యత్తుపై పెట్టుబడి. సాధారణంగా ప్రభుత్వం చేసే ఖర్చులను అనుత్పాదక వ్యయాలుగా భావిస్తారు. కానీ విద్యారంగంపై చేసే ఖర్చు మాత్రం దేశ భవిష్యత్తును నిర్మించే అత్యుత్తమ పెట్టుబడి. భౌతిక వనరుల కంటే మానవ వనరులే ఒక దేశానికి అసలైన సంపద. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, బాధ్యతాయుతమైన పౌరులు తయారవుతారు. విద్యపై పెట్టే ప్రతి రూపాయి పరోక్షంగా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది పేదరికాన్ని తగ్గించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యకరమైన, క్రమశిక్షణ కలిగిన సమాజాన్ని నిర్మించడంద్వారా సామాజిక రుగ్మతలు తగ్గుతాయి. అందుకే, బడ్జెట్‌లో విద్యకు ఇచ్చే ప్రాధాన్యతను కేవలం అంకెల్లో చూడకూడదు; అది రాబోయే తరాల అభివృద్ధికి వేసే పునాదిగా గుర్తించాలి.

# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త గోవారికర్

భారత దేశం గర్వించదగిన శాస్త్రవేత్తల్లో గోవారికర్ ప్రముఖులు. ఆయన అంతరిక్ష రంగంలో మరిచి పోలేని విశేష పరిశోధనలు చేసారు. భారత దేశంలో సైన్స్, టెక్నాలజీ శాఖ కార్యదర్శిగా,1991- 1993 మధ్యకాలంలో అప్పటి భారత ప్రధాని దివంగత పి.వి.నరసింహారావుకు శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించారు. భారత మాన్సూన్ నమూనా పితామహుడిగా పేరు గాంచిన ఆయన తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో వాతావరణ మార్పులను సూచించే వ్యవస్థను రూపొందించిన తొలి శాస్త్రవేత్త. ఆయన ఇస్రో కు ఛీఫ్ గా తన సేవలందించారు. వాతావరణం, జనాభా రంగాలలో కూడా తన సేవలనందించారు. 'పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డుల గ్రహీత. వసంత్ రాంచోడ్ గోవారికర్ (1933 మార్చి 25 – 2015 జనవరి 2) పూణేలో లో ఒక బ్రాహ్మణ కుటుంబంలో మార్చి 25, 1933 న జన్మించారు. తరువాత ఆయన మహారాష్ట్ర లోని కొల్హాపూర్ జిల్లాలో ప్రాథమిక విద్య, గ్రాడ్యుయేషన్ చేసారు.1950ల ప్రారంభంలో పరిశోధనల నిమిత్తం ఇంగ్లాండు వెళ్లారు. ఆయన ఎం.ఎస్.సి, కెమికల్ ఇంజనీరింగ్ లో పి.హెచ్.డి లను డా.ఎఫ్.హెచ్.గార్నర్ అధ్వర్యంలో చేసారు. ఆయన పరిశోధనల ఫలితం "గార్నర్–గోవారికర్ సిద్ధాంతం". ఈ సిద్ధాంతం ఘన పదార్థాల నుండి ప్రవాహాలకు ఉష్ణము, ద్రవ్యరాశుల బదిలీ గుర్చి విశ్లేషణ చేయబడిన గ్రంథము. 1959 నుండి 1967 వరకు ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో, ఆయన మొదట హార్వెల్‌లోని (బ్రిటిష్) అటామిక్ ఎనర్జీ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో, తరువాత సమ్మిట్ ఫీల్డ్‌లో పనిచేశారు. ఈ సంస్థ రాకెట్ మోటారుల ఉత్పత్తిలో పేరెన్నిక గన్నది. ఆయన ఆక్స్‌ఫర్డ్ తో పాటు కేంబ్రిడ్జ్ ఎగ్జామినేషన్ బోర్డ్ యొక్క ఎగ్జామినర్స్ బయటి ప్యానెల్ సభ్యుడిగా మరియు పెర్గామోన్ యొక్క బాహ్య సంపాదకీయ సిబ్బందిగా కూడా పని చేశారు. అక్కడ అనేక శాస్త్రీయ పుస్తకాలను సవరించడంలో సహాయం చేశారు. డాక్టర్ విక్రమ్ సారాభాయ్ సారథ్యంలో, డాక్టర్ గోవారికర్ 1967 లో తిరువనంత పురంలోని తుంబాలోని అంతరిక్ష కేంద్రంలో ప్రొపెల్లెంట్ ఇంజనీర్‌గా చేరారు. తరువాత ఈ కేంద్రం ఇతర అంతరిక్ష పరిశోధన సంస్థలతో కలిసి 1972 లో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వి.ఎస్.ఎస్.సి) గొడుగు కిందకు వచ్చింది. డాక్టర్ గోవారికర్ 1973 లో కెమికల్స్ అండ్ మెటీరియల్స్ గ్రూప్ డైరెక్టర్ అయ్యారు, చివరకు 1979 లో సెంటర్ డైరెక్టర్ అయ్యారు. 1985 వరకు ఆ పదవిలో కొనసాగారు.1994 – 2000 మధ్య మరాఠీ విజ్ఞాన్ పరిషత్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. భారత దేశంలో మొట్ట మొదటి ప్రయోగ వాహనం ఎస్ఎల్వి 3, వి.ఎస్.ఎస్.సి డైరెక్టర్ గా ఉన్న కాలంలో విజయ వంతమైన విజయాన్ని సాధించింది. భారత దేశం యొక్క ప్రయోగ వాహనాల కోసం క్లిష్టమైన ఘన ఇంధన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా స్వదేశీగా... అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చడంలో డాక్టర్ గోవారికర్ వృత్తి పరమైన నాయకత్వాన్ని అందించారు. ఇస్రో సంబంధిత 'సాలిడ్ ప్రొపెల్లెంట్ స్పేస్ బూస్టర్ ప్లాంట్' ఆయన నాయకత్వంలో 5,500 ఎకరాలకు పైగా భూమిని ఏర్పాటు చేశారు. ఆయన అంతరిక్ష పరిశోధన, వాతావరణ అంచనా, ఇతర అంశాల పై పరిశోధనలు చేశారు. గోవారికర్ యూకే అటామిక్ ఎనర్జీ అథారిటీలో కూడా పనిచేశారు. ఆయన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన 1995 నుండి 1998 మధ్య పూణే విశ్వ విద్యాలయ ఉపకులపతిగా పనిచేశారు. ఆయన దేశంలోని మొట్టమొదటి రుతుపవనాల సూచన నమూనా వెనుక ఉన్న వ్యక్తి అయినందున 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ మాన్‌సూన్ మోడల్' గా ప్రసిద్ధి చెందారు. 1988 నుండి, ప్రభుత్వ వాతావరణ శాస్త్రవేత్తలు ఈ నమూనాను గోవారికర్ పేరు పెట్టారు. చాలా ఖచ్చితమైన రుతుపవనాల అంచనాలను ముందుగానే ఉపయోగిస్తున్నారు. పౌర సరఫరా, పంట పద్ధతులు, చమురు విత్తనాల దిగుమతి రంగాలలో తగిన సర్దుబాట్లు చేయడానికి ప్రణాళిక దారులకు ఈ నమూనా చాలా సహాయకారిగా నిరూపించ బడింది

# మండే వేసవిలో పవర్‌ఫుల్ పండు



ఎండలు దంచికొడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంగా ఉండేందుకు.. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం ఉత్తమం.. ముఖ్యంగా సరిపడినంత నీరు తాగడం అలాగే.. మంచి ఆరోగ్యకరమైన పండ్లు తీసుకోవడం ఉత్తమం.. అలాంటి అద్భుతమైన పండ్లలో కర్బూజ ఒకటి.. ఇది తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు..వేసవికాలం వచ్చేసింది.. ఎండలు దంచికొడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంగా ఉండేందుకు.. డీహైడ్రేషన్ బారిన పడకుండా.. హైడ్రేషన్ గా ఉండేందుకు .. మంచి పండ్లను తీసుకోవడం మంచిది.. అలాంటి అద్భుతమైన పండ్లలో కర్బూజ ఒకటి.. ఇది వేసవిలో శరీరానికి అద్భుతమైన చలువ చేస్తుంది.. ఈ పండులో అధిక నీటి శాతం ఉంటుంది.. దీనిలో 90శాతానికి పైగా నీరు.. డీహైడ్రేషన్‌ను నివారించేలా సహాయపడుతుంది.

**శరీరంలోని వేడి తగ్గుతుంది:**
కర్బూజ అద్భుతమైన పండు.. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, శరీరాన్ని చల్లబరుస్తుంది, ఎండదెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది: కర్బూజను తీసుకుంటే.. రక్తపోటు అదుపులో ఉండటంతోపాటు.. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.. దీనిలో ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో.. అలాగే రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కడుపు సమస్యలకు చెక్: వేసవి కాలంలో తరచూ గ్యాస్, అజీర్తి, మలబద్ధకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు బాధపడుతుంటారు.. అయితే, ఈ సీజన్‌లో సులభంగా జీర్ణమయ్యే కర్బూజను తినడం ద్వారా.. కడుపు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. కంటి ఆరోగ్యం: కర్బూజ తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.. అలాగే.. కంటికి సంబంధించిన సమస్యలు కూడా దూరమవుతాయి.. దీనిలోని విటమిన్ ఎ బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతాయి.లైంగిక సమస్యలు: కర్బూజలో విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. అందువల్ల ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని రెగ్యులర్ గా తినడం వల్ల లైంగిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల్లో రాళ్లు: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారు కర్బూజను తీసుకుంటే.. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.. అలాగే.. కర్బూజ బరువును తగ్గడంలో.. చర్మ ఆరోగ్యానికి బాగా సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు. అయితే.. ప్రతి రోజూ కర్బూజను తినడం వల్ల ఇలా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంటున్నారు.

# కొబ్బరి నీళ్లు తాగితే ప్రమాదమా?



ప్రకృతి ప్రసాదించిన అత్యంత స్వచ్ఛమైన డ్రింక్ ఏది అంటే ఎవరైనా కొబ్బరి నీళ్లు అని చెబుతారు. విటమిన్లు, ఎలక్ట్రోలైట్లు, మినరల్స్‌కు నిలయమైన ఈ పానీయం దాహాన్ని తీర్చడమే కాదు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనం నమ్ముతాం. అయితే అదే కొబ్బరి నీరు ఒక నిండు ప్రాణాన్ని కేవలం 26 గంటల్లో బలితీసుకుంటుందని ఎవరైనా ఊహిస్తారా? కొన్ని నెలల క్రితం డెన్మార్క్‌లో 69 ఏళ్ల వృద్ధుడికి ఎదురైన విషాదకర ఘటన ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. డెన్మార్క్‌లో ఒక వృద్ధుడు తాజాగా కనిపిస్తున్న కొబ్బరికాయను కొట్టించుకుని నీళ్లు తాగాడు. తాగిన మూడు గంటలకే అతనికి విపరీతంగా చెమటలు పట్టడం, వాంతులు, వికారం మొదలయ్యాయి. ఆసుపత్రికి తరలించేసరికి అతను గందరగోళానికి గురై, కండరాల కదలికలపై నియంత్రణ కోల్పోయాడు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కేవలం 26 గంటల్లోనే అతని శరీరంలోని కీలక అవయవాలన్నీ విఫలమై మరణించాడు. మృత్యుపాశం: పరిశోధనలో తేలిన అంశం ఏంటంటే.. వైద్యులు నిర్వహించిన కొబ్బరి నీరు సేవించిన తర్వాత ప్రాణాంతకమైన 3-నైట్రోప్రొపియోనిక్ విషం వల్ల చనిపోయినట్లు అధ్యయనంలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ఆ కొబ్బరి నీళ్లలో 3-నైట్రోప్రొపియోనిక్ యాసిడ్ అనే శక్తివంతమైన శిలీంధ్ర విషం ఉన్నట్లు గుర్తించారు. బయటకు కాయ తాజాగా కనిపిస్తున్నా లోపల ఈ విషపూరిత శిలీంధ్రాలు వృద్ధి చెందుతాయి. ఇది ఎలా చేరుతుంది: కొబ్బరికాయలు కోసిన తర్వాత వాటిని సరైన పద్ధతిలో నిల్వ చేయకపోతే, ముఖ్యంగా వెచ్చని, తేమతో కూడిన వాతావరణంలో ఉంచినప్పుడు, పెంకుపై ఉండే సూక్ష్మ పగుళ్ల ద్వారా ఆర్త్రోబీనియం వంటి శిలీంధ్రాలు లోపలికి ప్రవేశిస్తాయి. ఇవి నీటిలో చేరి 3-ఔఖం అనే విషాన్ని ఉత్పత్తి చేస్తాయి. బయటకు కాయ ఎంతో తాజాగా కనిపిస్తున్నా, లోపల మాత్రం ఈ నిగూఢ విషం తయారవుతుంది. కలుషిత కొబ్బరి నీళ్లు తాగిన కొద్ది గంటల్లోనే వాంతులు, విరేచనాలు, తీవ్రమైన కడుపునొప్పి రావచ్చు. 3-ఔఖం నేరుగా మెదడును, నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీనివల్ల మూర్ఛలు, కండరాల అసాధారణ సంకోచాలు సంభవిస్తాయి. ఊపిరితిత్తుల్లో ద్రవం చేరడం, ఛాతి బిగుతుగా మారి శ్వాస తీసుకోవడం కష్టమవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. విషం తీవ్రత పెరిగితే కాలేయం, కిడ్నీలు దెబ్బతిని మరణం సంభవించవచ్చు. నీరు తాగేటప్పుడు కొంచెం పుల్లగా ఉన్నా, రుచి మారినా లేదా అసాధారణ వాసన వస్తున్నా వెంటనే ఆ నీటిని పారేయండి. ప్యాక్ చేసిన కొబ్బరి నీళ్లను పాశ్చరైజేషన్ చేస్తారు కాబట్టి, అవి నేరుగా చిప్ప నుండి తాగే వాటికంటే కొన్నిసార్లు సురక్షితం. కొబ్బరికాయలను చల్లని ప్రదేశంలో ఉంచండి. అయితే ఫ్రిజ్‌లో ఉంచినంత మాత్రాన ప్రమాదం పూర్తిగా పోదు, తాగే ముందు తనిఖీ ముఖ్యం. గర్భిణీలు, చిన్న పిల్లలు మరియు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు పచ్చి, శుద్ధి చేయని కొబ్బరి నీటిని తాగేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలి.

# బీట్‌రూట్..ఈ సమస్యలు ఉన్నవారు తాగితే రిస్క్

బీట్‌రూట్.. పోషకాల గని. ఇందులో ఉండే ఫోలేట్, పొటాషియం, విటమిన్-సి వంటి పోషకాలు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. రక్తాన్ని పెంచడానికి, చర్మాన్ని మెరుగుపరచడానికి చాలా మంది బీట్‌రూట్ జ్యూస్‌ను క్రమం తప్పకుండా తీసుకుంటారు. అయితే ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ పోషకమైన జ్యూస్ అందరికీ సరిపడదు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇది ప్రయోజనానికి బదులుగా హాని కలిగించే అవకాశం ఉంది. కిడ్నీలో రాళ్ల సమస్య : ఎవరికైతే కిడ్నీలో రాళ్లు ఉన్నాయో లేదా గతంలో ఆ సమస్యతో బాధపడ్డారో, వారు బీట్‌రూట్ జ్యూస్ తాగకపోవడమే మంచిది. బీట్‌రూట్‌లో ఆక్సలేట్ అనే మూలకం అధికంగా ఉంటుంది. ఇది కిడ్నీలో రాళ్ల సమస్యను మరింత తీవ్రతరం చేయడమే కాకుండా, కొత్తగా రాళ్లు ఏర్పడటానికి కారణమవుతుంది. తక్కువ రక్తపోటు: బీట్‌రూట్ సహజంగానే రక్తపోటును తగ్గించే గుణాన్ని కలిగి ఉంటుంది. ఇది హై బీపీ ఉన్న రోగులకు వరప్రసాదం లాంటిది. కానీ, ఇప్పటికే లో బీపీతో బాధపడేవారు దీనిని తీసుకుంటే రక్తపోటు మరింత పడిపోయి, నీరసం లేదా కళ్లు తిరగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. బలహీనమైన జీర్ణశక్తి: తరచుగా కడుపు నొప్పి, గ్యాస్ లేదా ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారు బీట్‌రూట్ రసానికి దూరంగా ఉండాలి. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల కొంతమందిలో జీర్ణక్రియ మందగించి, కడుపులో అసౌకర్యం కలిగే అవకాశం ఉంది.



**అలర్జీ సమస్యలు:** అలర్జీలు ఉన్నవారికి బీట్‌రూట్ రసం ఒక్కోసారి వికటించవచ్చు. దీనివల్ల చర్మంపై దురద, ఎర్రటి దద్దుర్లు లేదా చికాకు కలగవచ్చు. కొంతమందిలో వికారం లేదా వాంతులు వంటి దుష్ప్రభావాలు కూడా కనిపించవచ్చు. ఏదైనా అతిగా తీసుకుంటే అది హాని కలిగిస్తుందనేది మరువకూడదు. బీట్‌రూట్ జ్యూస్ మీ శరీరానికి సరిపడుతుందో లేదో తెలుసుకోవడానికి తక్కువ పరిమాణంలో ప్రారంభించడం లేదా మీ వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.



# మల్టీగ్రెయిన్ పిండి అందరికీ మంచిది కాదా?

ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య స్పృహ పెరగడంతో చాలా మంది సాధారణ గోధుమ పిండికి బదులుగా మల్టీగ్రెయిన్ పిండిని వాడుతున్నారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని భావించే మల్టీగ్రెయిన్ పిండి అందరికీ సరిపడకపోవచ్చు. ప్రకటనల్లో చూసినట్లుగా ఇది అందరికీ అమృతం లాంటిది కాదు. కొన్ని ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు జాగ్రత్త వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే, కొన్ని సందర్భాల్లో ఇది ఆరోగ్యానికి మేలు కంటే కీడే ఎక్కువ చేయవచ్చు అంటున్నారు.  ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య స్పృహ పెరగడంతో చాలా మంది సాధారణ గోధుమ పిండికి బదులుగా మల్టీగ్రెయిన్ పిండిని వాడుతున్నారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని భావించే మల్టీగ్రెయిన్ పిండి (ఓబీశ్రీబితిణతీజీతిని ంబిబిజీ) అందరికీ సరిపడకపోవచ్చు. ప్రకటనల్లో చూసినట్లుగా ఇది అందరికీ అమృతం లాంటిది కాదు. కొన్ని ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు జాగ్రత్త వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే, కొన్ని సందర్భాల్లో ఇది ఆరోగ్యానికి మేలు కంటే కీడే ఎక్కువ చేయవచ్చు అంటున్నారు. మల్టీగ్రెయిన్ పిండిలో గోధుమలతో పాటు జొన్నలు, సజ్జలు, రాగులు, సోయాబీన్ మరియు శనగలు వంటి వివిధ రకాల ధాన్యాలు కలుస్తాయి. ఇది పీచు పదార్థం (ఈతిఎవతీ) మరియు ప్రోటీన్లకు మంచి వనరు అయినప్పటికీ, అందరి శరీరతత్వానికి ఇది సెట్ అవ్వదు. మీ శరీర అవసరాలకు అనుగుణంగా ధాన్యాలను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారు: మల్టీగ్రెయిన్ పిండిలో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది. జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు లేదా ఐబీఎస్ (ఎఙా) వంటి సమస్యలు ఉన్నవారు దీనిని తింటే ఆహారం త్వరగా అరగదు. దీనివల్ల కడుపు నొప్పి, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి.
కిడ్నీ రోగులు: కిడ్నీ సమస్యలతో బాధపడేవారు తక్కువ పొటాషియం, ఫాస్పరస్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. మల్టీగ్రెయిన్ పిండిలో వివిధ రకాల చిరుధాన్యాలు కలవడం వల్ల వీటి శాతం పెరుగుతుంది, ఇది కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది.థైరాయిడ్ సమస్యలు: చాలా మల్టీగ్రెయిన్ మిశ్రమాలలో సోయాబీన్ పిండిని కలుపుతారు. సోయాలో ఉండే కొన్ని పదార్థాలు థైరాయిడ్ మందుల పనితీరును అడ్డుకుంటాయి. కాబట్టి థైరాయిడ్ ఉన్నవారు సోయా లేని పిండిని ఎంచుకోవాలి. అలర్జీ బాధితులు: మార్కెట్లో దొరికే పిండిలో ఏయే ధాన్యాలు ఏ నిష్పత్తిలో ఉన్నాయో స్పష్టంగా తెలియదు. గ్లూటెన్ పడని వారు లేదా కొన్ని రకాల ధాన్యాల పట్ల అలర్జీ ఉన్నవారు దీనిని వాడటం వల్ల చర్మ సమస్యలు లేదా శ్వాస ఇబ్బందులు రావచ్చు. నిపుణుల సలహా: బయట దొరికే రెడీమేడ్ ప్యాకెట్ల కంటే, ఇంటి వద్దే మీకు కావలసిన ధాన్యాలను తగిన నిష్పత్తిలో కలిపి పిండి పట్టించుకోవడం ఉత్తమం. ప్రారంభంలో తక్కువ పరిమాణంలో తిని, మీ శరీరానికి అది పడుతుందో లేదో గమనించాలి.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**30 వేల జరిమానా విధించిన కోర్టు**

**కోర్టు కఠిన తీర్పు నేరస్తులకు గట్టి హెచ్చరిక**

**వనపర్తి** : మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిపై నేరం రుజువుకావడంతో, వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ ఈ రోజు తీర్పునిచ్చారని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు.



**కేసు వివరాలు**

వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం లక్ష్మితాండాకు చెందిన ఒక మైనర్ బాలిక (9వ తరగతి) ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న సమయంలో, అదే తండాకు చెందిన నిందితుడు ఆమెను బలవంతంగా గ్రామం బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేశాడు.బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెతుకుతూ వెళ్లగా, గుట్ట దగ్గర ఏడుస్తూ ఉన్న బాలికను కనుగొన్నారు. జరిగిన ఘటనను బాలిక తన తల్లికి వివరించగా, తల్లి వెంటనే గోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.వెంటనే కేసు నమోదు చేసిన గోపాల్‌పేట్ ఎస్సై, రామన్ గౌడ్, అప్పటి సీఐ, సూర్య నాయక్ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు సాంకేతిక ఆధారాలు, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి సమర్ధవంతంగా వాదనలు వినిపించడంతో, నేరం నిరూపితమైందని కోర్టు నిర్ధారించి కఠిన శిక్ష విధించింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...సమాజాన్ని కుదిపేసే నేరాలకు పాల్పడిన వారిపై కోర్టులు కఠిన శిక్షలు విధించడం వల్ల నేరస్తుల్లో భయం పెరుగుతుంది.ఇలాంటి తీర్పులు సమాజానికి రక్షణ కవచంలా పనిచేస్తాయి.నేరం చేయాలనే ఆలోచనకే భయపడేలా న్యాయవ్యవస్థ వ్యవహరిస్తోంది. బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా, ఏ అన్యాయం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలి.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటానికి కృషి చేసిన పోలీసు అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్,కోర్టు సిబ్బందిఅందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి





**భద్రాద్రి** : ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (ఆప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయిన్ పల్లి మండలం కొదురుపాక పీహెచ్‌సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం**

**పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ**

**ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత**





**రాజన్న సిరిసిల్ల** : టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయిన్ పల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు.కలెక్టర్ మాట్లాడారు. " ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక "లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు." టీబీ ముక్త్ భారత్ అభియాన్ " లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష

**జరిమానా తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ముగ్గురు స్మగ్లర్లకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం (ఖీాయాఈ) కఠిన చర్యలు అమలు చేస్తోంది. గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 17/2016 కేసులో ముగ్గురు ముద్దాయిలు తిరుపతి జిల్లా పనపాకం అటవీ పరిధిలోని .ముంగిలిపట్టు రేంజ్ లో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు, సేలం జిల్లా కు చెందిన ఎస్ తంగారాజు, టి. రాజేంద్రన్ బెంగుళూరుకు చెందిన డి. నవాజ్ కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తంగారాజ్, రాజేంద్రన్ లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.3.10 లక్షలు.జరిమానా నవాజ్ కు ఐదేళ్ల జైలు శిక్ష రూ. 6.10 లక్షలు జరిమానా విధించారు తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న టాస్క్ ఫోర్స్ దర్యాప్తు అధికారులను, కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

## ఈనెల 28 న జాతీయ లోక్ అదాలత్

**రాజీమార్గమే రాజ మార్గం: పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్**

**సిద్దిపేట** : పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడదగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు..చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృధా చేసుకోవద్దు జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్. రష్మీ పెరుమాళ్ సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్** : కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు.జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డి ఆర్ డి ఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్త ప్రాణ కోటికి నీరు ప్రాణదారం

**రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్**



**వనపర్తి** : అంతర్జాతీయ నీటి దినోత్సవం మార్చి 22.ను పురస్కరించుకొని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండలంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ నుండి రైతు వేదిక వరకు విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అందరూ కలిసి నినాదాలు, ప్లకార్డ్స్ పట్టుకొని, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి మాట్లాడుతూ నేటి ప్రాముఖ్యత, దాని సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం గా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా నీటికి సంబంధించిన సమస్యలను గుర్తించడంతో పాటు నీరు, పారిశుద్ధ్య సంక్షోభాన్ని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టడం ఈరోజు ముఖ్య ఉద్దేశం. భూగర్భ జలాలను పెంచుకోవడానికి మన వంతు కృషి చేయాలి, అడవుల్ని పెంచడం,నదుల అనుసంధానం ద్వారా ఆనకట్టల నిర్మాణం,చెరువులు కాపాడుకోవడం, కాలుష్యాన్ని తగ్గించడం లాంటి చర్యలు భూగర్భ జలాల పతనాన్ని కొంతమేర ఆపుతాయి. భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పడం జరిగింది. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ సమస్త ప్రాణం కోటికి నీరు ప్రాణాధారం. ప్రకృతిలో లభించే అతి ముఖ్యమైన సహజ వనరులలో ఇది ఒకటి. మానవ ఆరోగ్యం, వ్యవసాయం ,పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థల సమతౌల్యానికి ఇది అత్యంత ఆవశ్యకం. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న నీటి కొరత,కాలుష్యం, దుర్వినియోగం లాంటివి భూమి స్థిరత్వానికి తీవ్రముప్పును కలిగిస్తున్నాయి అని పేర్కొనడం జరిగింది.వెల్దండ గ్రామ సర్పంచ్ ఎం.యాదమ్మ మాట్లాడుతూ మనభూమి మీద మూడు వంతులు నీరు ఉన్న, అందులో 97% సముద్రపు ఉప్పు నీరే. మిగతా మూడు శాతం మాత్రమే మంచినీరు. నీటి పారుదల శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో ఇంకుడు గుంతలు, చిన్నపాటి చెరువులు నిర్మించుకోవాలి వాలుకు అడ్డంగా కాంటూర్ కందకాలు తవ్వి నీటిని భూమిలోకి ఇంకేటట్లు చేసుకోవాలి అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన చేయించి భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత కాబట్టి అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. భూగర్భ జలాల గురించి విద్యార్థులు డ్రాయింగ్ ఉపన్యాసం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, మెమోరాండాలు అందించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను, అతిథులను రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీ,గ్రామ వార్డు మెంబర్లు, అధికారులు, హెల్త్ ఆఫీసర్, ఆర్డీఎస్ సిబ్బంది శ్రీలక్ష్మి,అరుణ, ఎడ్విన్, తోట కన్నన్ కుమార్, బి రమేష్, అనకొండ రాజశేఖర్, ముబిన్, స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# బ్యాంక్‌లకు నగదు కటకట

భారత బ్యాంకింగ్ వ్యవస్థ తీవ్ర నగదు కొరతను ఎదుర్కొంటుంది. బ్యాంక్‌ల్లో ద్రవ్య లభ్యత ఒక్కసారిగా భారీ లోటులోకి జారుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుండి మార్చి 15 వరకు రోజువారి సగటున రూ.2.50 లక్షల కోట్ల నగదు మిగులు ఉండగా.. ప్రస్తుతం అది రూ.65,900 కోట్ల (7.01 బిలియన్ డాలర్లు) లోటుకు చేరకుంది. ఇది గతేడాది డిసెంబర్ 29 తర్వాత నమోదైన అత్యధిక లోటు స్థాయి. ప్రస్తుతం పరిస్థితి ఒక్కసారిగా తలకిందులైంది. 2026 సంవత్సరంలో ఇంతటి స్థాయిలో నగదు కొరత ఏర్పడటం ఇదే తొలిసారి. ప్రధానంగా భారీగా పన్ను చెల్లింపులు జరగడం, విదేశీ మారక ద్రవ్య మార్కెట్‌లో రూపాయి తీవ్రంగా పతనం కావడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తీసుకున్న చర్యలతో నగదు లభ్యత తగ్గింది. ఆర్థిక సంవత్సరం 2025-26 ముగింపు నేపథ్యంలో అడ్వాన్స్ టాక్స్, జిఎస్‌టి రూపంలో భారీగా నగదు బ్యాంకుల నుంచి బయటకు వెళ్లడం ప్రధాన కారణమని హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ ప్రిన్సిపల్ ఎకనామిస్ట్ సాక్షి గుప్తా తెలిపారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల వల్ల రూపాయి విలువపై ఒత్తిడి పెరిగింది. దీన్ని అడ్డుకునేందుకు మార్చి నెలలో ఆర్‌బిఐ సుమారు 20 బిలియన్ డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేసింది. నగదు కొరత ప్రభావంతో స్వల్పకాలిక రుణాల రేట్లు ఆర్‌బిఐ పాలసీ రేటు 5.25 శాతం కంటే 10 బేసిస్ పాయింట్లు పెరిగి 5.35 శాతానికి పెరిగింది. ఇది బ్యాంక్‌ల్లోని నగదుపైనా ఒత్తిడి పెంచింది. ఆర్థిక ఒత్తిడి మార్చి 31 తర్వాత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపులో ప్రభుత్వం చేసే ఖర్చుల వల్ల తిరిగి వ్యవస్థలోకి నగదు చేరుతుందని అంచనా వేస్తోన్నారు.



## ఏప్రిల్‌లోనూ ఆసియాకు తగ్గనున్న చమురు సరఫరా



ప్రపంచంలోనే ప్రధాన చమురు ఎగుమతిదారు సౌదీ అరామ్కో ఆసియాకు ఏప్రిల్‌లో వరుసగా రెండవ నెల కూడా ఆసియాకు చమురు సరఫరాను తగ్గించినట్లు సంబంధిత వర్గాలు సోమవారం తెలిపాయి. ఏప్రిల్‌లో యాన్బులోని రెడ్‌సీ పోర్ట్ నుండి ఎగుమతి అయిన అరబ్ లైట్ క్రూడ్‌ను మాత్రమే సరఫరా చేయనున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆసియా రిఫైనరీలకు సరఫరా తగ్గనుండటంతో శుద్ధి చేసిన ఉత్పత్తులపై పరిమితులు మరింత తీవ్రం కానున్నాయి. ఈ వార్తపై అరామ్కో స్పందించాల్సివుంది. సౌదీ అరేబియా మార్చిలో రోజుకి 4.355మిలియన్ బ్యారెల్స్‌ను ఎగుమతి చేసినట్లు క్ప్లర్ సంస్థ తెలిపింది. రోజుకి 7.108 మిలియన్ బ్యారెల్స్‌ను ఎగుమతి చేసిన ఫిబ్రవరి నెలతో పోలిస్తే ఎగుమతి తగ్గినట్లు సంస్థ పేర్కొంది. హార్ముజ్ జలసంధిలో ఏర్పడిన అంతరాయాన్ని భర్తీ చేసేందుకు అరామ్కో సంస్థ యాన్బు పోర్ట్ నుండి ముడి చమురు ఎగుమతిని పెంచేందుకు యత్నిస్తోంది. దీంతో మార్చిలో లోడింగ్ రికార్డు స్థాయికి పెరుగుతాయని అంచనావేస్తోంది. చైనా సంస్థ సినోపెక్, మార్చిలో యాన్బు పోర్ట్ నుండి సుమారు 24 మిలియన్ బ్యారెళ్ల సౌదీ ముడిచమురును పంపిణీ చేసేందుకు యత్నిస్తోంది. సౌదీ అరామ్కోకి చెందిన సమ్రెఫ్ రిఫైనరీ సమీపంలో ఒక డ్రోన్ కూలిపోవడంతో, గురువారం (మార్చి 19న ) యాన్బు పోర్ట్‌లో చమురు లోడింగ్‌కు కొంతసేపు అంతరాయం కలిగిన సంగతి తెలిసిందే.

## మోడీ హయాంలో రూపాయి మహా పతనం



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు అత్యంత అధ్వానంగా మారుతోంది. భారత దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ప్రధాని మోడీ హయంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 94 మార్క్‌కు క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం, భారత్ నుంచి విదేశీ ఇన్వెస్టర్లు భారీగా నిధులను ఉపసంహరించుకోవడంతో సోమవారం అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 50 పైసలు పతనమై రికార్డు స్థాయిలో 94.03కు దిగజారింది. ఉదయం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో 93.84 వద్ద తెరుచుకున్న రూపాయి.. వెంటనే 94కు పడిపోయింది.శుక్రవారం 64 పైసలు క్షీణించి 93.53 కనిష్టాన్ని తాకి.. తొలిసారి 93 మార్క్‌ను చేరిన రూపాయి విలువ మరో సెషన్‌లోనే 94 మార్క్‌ను దాటడం తీవ్ర ఆందోళనకర అంశం. పశ్చిమాసియాలో పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు, దేశీయ స్టాక్ మార్కెట్లు ఒక్కరోజే 1,836 పాయింట్లు కుప్పకూలడం రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో రూపాయి విలువ రూ.93.60 నుండి 94.40 మధ్య ట్రేడ్ అయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే రిజర్వ్ బ్యాంక్ జోక్యం చేసుకుంటే దిగువ స్థాయిల వద్ద కొంత మద్దతు లభించవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ పతనం కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారుతోంది. రూపాయి విలువ ఇలాగే క్షీణిస్తూ ఉంటే దేశంలో ద్రవ్యోల్బణం నియంత్రణ తప్పే ప్రమాదం ఉంది.

## ఇన్‌సైడర్ పరిధిలోకి సెబీ ఛైర్మన్




'పరస్పర విరుద్ధ ప్రయోజనాలు', సెబీ అధికారుల వెల్లడి నిబంధనలపై ఉన్నత స్థాయి కమిటీ చేసిన పలు సిఫారసులను సెబీ బోర్డు సోమవారం ఆమోదించింది. ఈ కమిటీకి విజిలెన్స్ మాజీ చీఫ్ కమిషనర్ ప్రత్యూష్ సిన్హా అధ్యక్షత వహించారు. సెబీ సభ్యులు, అధికారుల ఆస్తులు, పెట్టుబడులు, రుణాలు, ఇతర సంబంధిత విషయాల వెల్లడికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను సమగ్రంగా సమీక్షించడానికి ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సెబీ ఛైర్మన్, పూర్తి స్థాయి సభ్యులను కూడా 'ఇన్‌సైడర్' పరిధిలోకి తీసుకురానున్నట్లు సెబీ తెలిపింది. బోర్డు సభ్యులు, ఉద్యోగులు విధుల్లో చేరినప్పుడు, ఏటా, నిర్దిష్ట సందర్భాల్లో, విధులను వదిలి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వారి ఆర్థిక వివరాలను వెల్లడించాలని కమిటీ సూచించింది. తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) వివరాల వెల్లడిని సులభతరం చేసి మదుపర్లకు మరింత అనుకూలంగా మార్చే ఉద్దేశంతో ఆఫర్ పత్రాలను సంక్షిప్త రూపంలో అందించే విధానాన్ని సెబీ అందుబాటులోకి తెచ్చింది. ఐపీఓ వివరాలను పూర్తి స్థాయిలో పొందుపరిచే డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌తో పాటు.. సంక్షిప్త రూపంలో తెలియజేసే డ్రాఫ్ట్ అబ్రిడ్జ్‌డ్ ప్రాస్పెక్టస్‌ను కూడా పబ్లిక్ ఇష్యూకు వచ్చే కంపెనీలు ఇకపై సమర్పించాల్సి ఉంటుంది. వ్యాపార విధానం, ఆర్థిక పరమైన అంశాలు, ప్రమోటర్లు, రిస్క్‌లు, కీలక పనితీరు సూచీల వివరాలు సులువుగా అర్థం చేసుకునేలా ఈ పత్రంలో ఉండనున్నాయి. ఇష్యూకు రాబోయే కంపెనీ వెబ్‌సైట్, ఎక్కడైతే షేర్లు నమోదు చేయనుందో, ఆ స్టాక్ఎక్స్ఛేంజీలు, లీడ్ మేనేజర్ల వద్ద ఈ అబ్రిడ్జ్‌డ్ ప్రాస్పెక్టస్‌ను అందుబాటులో ఉంచాలని సెబీ తెలిపింది. ఈ సంక్షిప్త పత్రాల్లో కంపెనీ ప్రాథమిక వ్యాపార వివరాలను 500 పదాల్లోపే తెలియజేయాల్సి ఉంటుంది.

## ట్రంప్ నిర్ణయంతో ఊపందుకున్న మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం శక్తివంతమైన లాభాలతో ప్రారంభమయ్యాయి. ఇరాన్‌పై జరగాల్సిన దాడులను నిలిపివేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ప్రభావంతో అంతర్జాతీయంగా చమురు ధరలు గణనీయంగా తగ్గాయి. ఈ పరిణామం ప్రపంచ మార్కెట్లలో సానుకూల వాతావరణాన్ని సృష్టించగా, దాని ప్రభావం భారత మార్కెట్లపై కూడా స్పష్టంగా కనిపించింది.ట్రేడింగ్ ప్రారంభంలోనే బిఎస్‌ఈ సెన్సెక్స్ సుమారు 1000 పాయింట్లకు పైగా ఎగసి 73,775 స్థాయికి చేరగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 కూడా 300 పాయింట్లకు పైగా లాభపడి 22,848.80 వద్ద కొనసాగింది. అయితే, ఈ లాభాల మధ్య రూపాయి మాత్రం బలహీనంగానే కొనసాగుతూ మరో 18 పైసలు పడిపోయి 93.71 వద్ద ట్రేడ్ అవుతోంది. రంగాల వారీగా చూస్తే ఆటో, బ్యాంకింగ్, ఎనర్జీ, ఫార్మా షేర్లు 1-2 శాతం వరకు లాభాల్లో నిలిచాయి. ముఖ్యంగా ఏషియన్ పెయింట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, టైటాన్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, గ్రాసిమ్ ఇండిస్టీస్ వంటి కంపెనీల షేర్లు మంచి ప్రదర్శన చూపుతున్నాయి. అంతర్జాతీయంగా కూడా మార్కెట్లలో సానుకూల ధోరణి కనిపిస్తోంది. జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. మరోవైపు, సోమవారం అమెరికా మార్కెట్లు కూడా గ్రీన్‌లో ముగిశాయి. ఇక బ్రెంట్ క్రూడ్ ధరలు దాదాపు 13 శాతం పడిపోవడంతో 99 డాలర్ల వద్ద స్థిరపడటం గమనార్హం. ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసింది.

# 'అఫ్గనిస్తాన్‌తో సిరీస్ బాయ్‌కాట్ చేయొచ్చు'




క్రికెట్ ఐర్లాండ్ ఇటీవలే అఫ్గనిస్తాన్‌తో వన్డే సిరీస్ ఆడనున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి షెడ్యూల్ కూడా విడుదల చేసింది. సొంతగడ్డపై ఆగష్టు 5- 14 వరకు ఐర్లాండ్- అఫ్గనిస్తాన్ మధ్య ఐదు వన్డేలు జరుగనున్నట్లు వెల్లడించింది. కాగా గతంలో ఇంగ్లండ్, ఐర్లాండ్ జట్లు అఫ్గనిస్తాన్‌తో క్రికెట్ మ్యాచ్‌లు బహిష్కరిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందుకు అఫ్గన్‌లో 2021లో తిరిగి వచ్చిన తాలిబన్ ప్రభుత్వం మహిళలు, బాలికల పట్ల అనుసరిస్తున్న విధానాలే కారణం. అయితే, చాంపియన్స్ ట్రోఫీ టోర్నీ సమయంలో ఇంగ్లండ్ అఫ్గన్‌తో మ్యాచ్ బాయ్‌కాట్ చేస్తామని ముందుగా చెప్పినా.. ఆ తర్వాత మాత్రం మ్యాచ్ ఆడింది. ఇక ఐర్లాండ్ తాజాగా అఫ్గనిస్తాన్‌తో స్వదేశంలో సిరీస్ ఆడనుండటం పట్ల విమర్శలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో క్రికెట్ ఐర్లాండ్ హై పర్ఫామెన్స్ డైరెక్టర్ గ్రేమ్ వెస్ట్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాము అఫ్గన్‌తో సిరీస్ నిర్వహిస్తున్నా.. ఇష్టం లేని ఆటగాళ్లు తప్పుకొనే స్వేచ్ఛ ఉందని పేర్కొన్నాడు. ఈ మేరకు బీబీసీతో మాట్లాడుతూ.. "కచ్చితంగా ఆటగాళ్లకు మేము ఆ వెసలుబాటు కల్పిస్తాం.

ఇప్పటికే పురుష, మహిళల జట్లతో మేము ఈ విషయంలో అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నాము. బోర్డుతో కూడా మాట్లాడాము. ఇరు వర్గాలకు ఇందుకు సంబంధించి పూర్తి అవగాహన ఉంది. ఈ విషయంలో వారికి స్వేచ్ఛ ఉంటుంది" అని వెస్ట్ పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే.. క్రికెట్ ఐర్లాండ్ సీఈవో ఇటీవలే ఎంపికైన సారా కీన్ అఫ్గనిస్తాన్‌తో సిరీస్ నిర్వహణ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళగా తనకు ఈ విషయంలో నైతికంగా కాస్త ఇబ్బందిగానే ఉందని.. అయితే, సిరీస్ బహిష్కరించడం ద్వారా సాధించేది ఏమీ ఉండకపోవచ్చని అన్నారు. తమ బోర్డులో నలభై శాతం మహిళలే ఉన్నారని.. అఫ్గనిస్తాన్‌తో సిరీస్‌ను బహిష్కరించే బదులు.. ఆ మహిళా జట్టును కూడా ఐర్లాండ్‌కు పంపాల్సిందిగా కోరినట్లు సారా తెలిపారు. కాగా ఇటీవల ఐర్లాండ్ టీ20 ప్రపంచకప్-2026 టోర్నీలో విఫలమైంది. కనీసం సూపర్-8 దశ చేరకుండానే లీగ్ స్టేజీలోనే నిష్క్రమించింది. ఫలితంగా టీ20 కెప్టెన్ పదవికి పాల్ స్టిర్లింగ్ రాజీనామా చేశాడు. ఇదిలా ఉంటే.. ఆగష్టులో అఫ్గనిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్‌కు బ్రీడీ, బెల్‌ఫాస్ట్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

## రాయల్ డీల్..

## బెంగళూరు, రాజస్థాన్‌లో యాజమాన్య మార్పు

జైపూర్: అనుకున్నదే జరిగింది! ఐపీఎల్-19 ప్రారంభానికి కొద్దిరోజుల ముందే ఈ లీగ్ తొలి సీజన్ విజేత రాజస్థాన్ రాయల్స్‌తో పాటు 18వ సీజన్‌లో కప్పు కొట్టిన డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల అమ్మకం ప్రక్రియ కొలిక్కి వచ్చింది. ఈ ఫ్రాంచైజీలను అమ్మేయనున్నారని గడిచిన ఆరునెలలుగా వస్తున్న వార్తలను నిజం చేస్తూ రాజస్థాన్, బెంగళూరు జట్లు ఐపీఎల్ చరిత్రలోనే భారీ ధరకు అమ్ముడుపోయాయి. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సోమానీతో పాటు వాల్‌మార్ట్ ఫ్యామిలీ (రాబ్ వాల్టన్), హ్యాంప్ ఫ్యామిలీ రాయల్స్‌ను 1.63 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 15,300 కోట్లు)కు దక్కించుకున్నట్టు సమాచారం. ఈ వార్త వెలువడ్డ కొద్దిసేపటికే బెంగళూరు సేల్ డీల్ కూడా ఖాయమైంది. ఆదిత్యా బిర్లా గ్రూప్ (ఏబీజీ), బ్లాక్‌స్టోన్, డేవిడ్ బ్లిట్జర్స్ బోల్ట్ వెంచర్స్‌తో పాటు ప్రముఖ మీడియా దిగ్గజం టైమ్స్ ఆఫ్ ఇండియాతో కూడిన కన్సార్టియం ఆర్‌సీబీని 1.78 బిలియన్ డాలర్ల (రూ. 16,700 కోట్లు)కు సొంతం చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిపై అటు ఫ్రాంచైజీలు గానీ, ఇటు సంబంధింత కొనుగోలుదారులుగానీ అధికారిక ప్రకటనేమీ చేయకపోయినా త్వరలోనే ఈ ప్రకటన వెలువడనున్నట్టు ఆ ఫ్రాంచైజీల వర్గాలు తెలిపాయి. అయితే తాజా ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే అమ్మకానికి సంబంధించిన ప్రక్రియ మొదలవనున్నట్టు తెలుస్తున్నది. బీసీసీఐ ఆమోదం పొందిన వెంటనే యాజమాన్య హక్కులు బదిలీ అవుతాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బీసీసీఐ నిర్వహించే ఏజీఎం తర్వాతే ఈ సేల్ డీల్ పూర్తవనుంది. తాజా డీల్‌తో ఐపీఎల్‌లో బెంగళూరు, రాజస్థాన్ అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీలుగా నిలిచాయి. 2021లో బీసీసీఐ నిర్వహించిన కొత్త ఫ్రాంచైజీల వేలంలో సంజీవ్ గొయెంకా సారథ్యంలోని ఆర్‌పీఎస్‌జీ లక్నో జట్టును రూ. 7వేల కోట్లకు కొనుగోలు చేయడమే ఇప్పటిదాకా రికార్డు. తాజా డీల్ అందుకు రెండింతలుండటం గమనార్హం. నాలుగు సంస్థలతో కూడిన ఆర్‌సీబీ కన్సార్షియం.. యూనైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ (యూఎస్ఎల్) నుంచి పూర్తిస్థాయి యాజమాన్య హక్కులను సొంతం చేసుకోనుంది. ఈ డీల్‌తో ఆర్‌సీబీ మెన్స్, ఉమెన్స్ జట్ల ఓనర్‌షిప్ రైట్స్.. కొత్త కన్సార్షియానికి బదిలీ అవనున్నాయి. ఈ గ్రూప్‌నకు ఆదిత్యా బిర్లా గ్రూప డైరెక్టర్ ఆర్యమన్ విక్రమ్ బిర్లా చైర్మన్‌గా వ్యవహరించనుండగా టైమ్స్ ఆఫ్ ఇండియా నుంచి సత్యన్ గజ్వాని ఉపాధ్యక్షుడుగా ఉంటారు. ఇక రాయల్స్‌ను దక్కించుకునేందుకు ఆర్‌సీబీ యాజమాన్య పగ్గాలు అందుకోనున్న ఏబీజీతో పాటు మరో రెండు, మూడు ప్రముఖ సంస్థలు రేసులో నిలిచినా సోమానీ కన్సార్టియం అందరికంటే ఎక్కువ బిడ్ వేసి రాజస్థాన్‌ను చేజిక్కించుకున్నట్టు తెలుస్తున్నది. యూఎస్‌లోని అరిజోనా రాష్ట్రానికి చెందిన సోమాని.. 15 ఏండ్లుగా వ్యాపారరంగంలో ఉన్నారు.

# స్పోర్ట్స్

## భవిష్య కెప్టెన్‌గా రింకూ సింగ్..

## ప్రకటన విడుదల

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్‌తో రింకూ





ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2026 ఆరంభానికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కీలక ప్రకటన చేసింది. తమ జట్టు వైస్ కెప్టెన్‌గా టీమిండియా స్టార్, టీ20 ప్రపంచకప్ విజేత రింకూ సింగ్‌ను నియమించినట్లు తెలిపింది. ఇందుకు సంబంధించి కేకేఆర్ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఐపీఎల్-2024లో కేకేఆర్ కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రేయస్ అయ్యర్ జట్టును చాంపియన్‌గా నిలిపాడు. అయితే, మెగా వేలం-2025కి ముందు యాజమాన్యంతో విభేదాలు తలెత్తగా అతడు జట్టును వీడాడు. ట్రోఫీ అందించిన కెప్టెన్ అయినప్పటికీ కేకేఆర్ అతడిని ఆపే ప్రయత్నం చేయలేదనే విమర్శలు వచ్చాయి. ఇక మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల రికార్డు ధరకు శ్రేయస్‌ను కొనుగోలు చేసి.. కెప్టెన్‌ను చేసింది. ప్రతిగా 2025లో జట్టును ఫైనల్‌కు చేర్చి అతడు సత్తా చాటాడు. మరోవైపు.. శ్రేయస్ అయ్యర్ స్థానంలో కేకేఆర్ అనూహ్య రీతిలో టీమిండియా వెటరన్ ఆటగాడు అజింక్య రహానేను కెప్టెన్‌గా నియమించింది. గతేడాది రహానే సారథ్యంలో కేకేఆర్ పద్నాలుగు మ్యాచ్‌లకు కేవలం ఐదే గెలిచి.. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. అయినప్పటికీ కేకేఆర్ ఈ ఏడాది కూడా రహానేను కెప్టెన్‌గా కొనసాగించనుంది.

### భవిష్య కెప్టెన్ రింకూనే

నిజానికి రింకూకే సారథ్య బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం జరిగింది. ఆకాశ్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు సైతం రింకూ చుట్టు జట్టును అభివృద్ధి చేయాలని సూచించారు. అయితే, తాజాగా అతడిని రహానే డిప్యూటీగా నియమిస్తూ కేకేఆర్ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీనిని బట్టి కేకేఆర్ భవిష్య కెప్టెన్ రింకూనే అని యాజమాన్యం సంకేతాలు ఇచ్చినట్లు అయింది. కాగా 2018 నుంచి రింకూ సింగ్ కేకేఆర్‌తో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు 59 మ్యాచ్‌లలో కలిపి 1099 పరుగులు సాధించాడు. ఫినిషర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అదే జోరులో టీమిండియా తరఫునా ఎంట్రీ ఇచ్చి టీ20 ప్రపంచకప్-2024 గెలిచిన జట్టులో రిజర్వు ప్లేయర్‌గా ఉన్నాడు. ఇక ఇటీవల ముగిసిన పొట్టి క్రికెట్ వరల్డ్‌కప్ 2026 గెలిచిన భారత జట్టులో అతడు సభ్యుడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రింకూది పేద కుటుంబం. అయినప్పటికీ అనేక సవాళ్లకు ఎదురు నిలిచి క్రికెటర్‌గా ఎదిగాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో ఒకే ఓవర్లో ఐదు సిక్సర్లు బాది లైమ్‌లైట్‌లోకి వచ్చిన రింకూ ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. గతేడాది మినీ వేలానికి ముందు కేకేఆర్ రింకూను రూ. 13 కోట్లకు రిటైన్ చేసుకుంది. అయితే, అతడి విజయాలను పూర్తిస్థాయిలో ఆస్వాదించకుండానే.. ముఖ్యంగా టెస్టుల్లో రింకూ ఆడాలన్న కోరిక తీరకుండానే అతడి తండ్రి ఇటీవలే మరణించాడు.


## 'దీవాన' మ్యూజికల్ జర్నీ స్టార్ట్...



'శుభం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'దీవాన'. ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.ఇప్పుడు తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. 'సంగీత ప్రయాణం ఇక్కడే మొదలవుతుంది.. ప్రేమ తొలి స్వరాలు మీ హృదయాన్ని తాకనివ్వండి.. దీవాన నుంచి ఫస్ట్ సింగిల్ 'ఇది ప్రేమ' మార్చి 24న విడుదల కాబోతున్నది' అని ప్రకటించారు. కాగా.. ఈ చిత్రాన్ని అర్వ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్‌పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి రూపొందిస్తున్న 'దీవాన' సినిమాను గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ సినిమా స్టోరీ పోస్టర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ రాగా.. ఇంటెన్స్ లవ్ స్టోరీగా వస్తున్న 'దీవాన' హర్షిత్ రెడ్డి కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా కానుంది.

# నీలా ఎవరూ ఉండలేరు!

అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా సైంటిఫిక్ ఫాంటసీ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. నాలుగైదు నెలల్లో ఈ సినిమా షూటింగ్ పూర్తి కానున్నట్లు సమాచారం. ఇప్పటికే దాదాపు 50 శాతానికిపైగా చిత్రీకరణ పూర్తయినప్పటికీ ఈ సినిమా తాలూకు ఎలాంటి ప్రచార చిత్రం బయటకు రాలేదు. దాంతో ఈ సినిమా టైటిల్ గురించి, బన్నీ పాత్ర గురించి సోషల్‌మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతున్నది.వీశీజఊవం ఈ సినిమాలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. తాజాగా దానికి బలం చేకూర్చేలా దర్శకుడు అట్లీ సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. సింహం ముఖాన్ని రెండు భిన్న రంగుల్లో చూపిస్తూ ఆయన షేర్ చేసిన ఫొటో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఇది అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ గురించి ఇచ్చిన హింట్ అని అభిమానులు భావిస్తున్నారు. ఈ పోస్టర్‌కు 'నీలా ఎవరూ ఉండరు. అదే నీ శక్తి' అంటూ క్యాప్షన్‌ను జోడించారు దర్శకుడు అట్లీ. ఈ క్యాప్షన్ సైతం సినిమా కథపై మరింత ఆసక్తిని పెంచేలా ఉంది. రెండు సమాంతర ప్రపంచాల నేపథ్య కథాంశంతో భారీ గ్రాఫిక్స్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టిన రోజైన ఏప్రిల్ 8న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.



## 'గాయపడ్డ సింహం'నికి కండిషన్స్ అప్లై

డిఫరెంట్ కంటెంట్‌తో ఎంటర్‌టైన్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్- డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం'తో అలరించబోతున్నారు.ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ నిర్మిస్తుండగా.. మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో రిలీజ్ కానున్నట్లు ప్రకటించారు చిత్ర బృందం. దిల్ రాజు థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేసి, ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ..'ఈ సినిమా టీజర్ చాలా నచ్చింది. తర్వాత కాన్సెప్ట్ కూడా చెప్పారు. నాకు చాలా నచ్చింది. దీంతో ఈ సినిమాని ప్రపంచవ్యాప్తంగా మేము రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చాం.టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాని మా ఎస్విసి ద్వారా వరల్డ్ వైడ్ రిలీజ్ చేయబోతున్నాం. మే 1న ఈ సినిమా రిలీజ్ అవుతుందని అనౌన్స్ చేశాం. అయితే దానికి కూడా కండిషన్స్ అప్లై. ఎందుకంటే ఏప్రిల్ 30కి పెద్ది సినిమా ఆల్రెడీ అనౌన్స్ అయింది. ఆ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ ఉంటుంది. ఒకవేళ పెద్ది రిలీజ్ అయితే ఈ సినిమా పోస్ట్‌పోన్ అవుతుంది. మళ్ళీ మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. అవసరమనుకుంటే ఒక వారం రోజులు వెనక్కి జరుపుకునే అవకాశం కూడా ఉంటుంది' అని తెలిపారు.







## ప్రత్యేక అతిథులతో ఫస్ట్ టైమ్ అడివి శేష్ డ్యాన్స్

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఇప్పుడు కొత్త అవతార్‌లో డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇందులో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. షానియల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో కొనసాగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, అలాగే మొదటి సాంగ్ 'రుబారు'.. అన్నీ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన పొందుతూ సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పాయి. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. డెకాయిట్ సెకండ్ సింగిల్ 'చిచ్చుబుడ్డి' మార్చి 28న రిలీజ్ కానుంది. ఇది అదిరిపోయే డాన్సింగ్ నెంబరు. ఈ పాట కోసం చార్ట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్లో అడివి శేష్ డాన్సింగ్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఉండబోతుందని తెలిపారు. ఈ మూవీని ట్రూ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి రూపొందిస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలకు కానుంది.




## ఇంద్రగంటి దర్శకత్వంలో రోషన్?



టాలీవుడ్ యువ నటుడు రోషన్ మేక వరుస సినిమాలను ఓకే చేస్తూ జెట్ స్పీడ్‌లో ముందుకు వెళ్తున్నాడు. కొంతకాలం క్రితమే ఈయన నటించిన 'ఛాంపియన్' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.అయితే ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంలో విఫలం అయింది. ఇప్పటికే రోషన్, శైలేష్ కొలను దర్శకత్వంలో ఓ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. తాజాగా మరో లవ్ స్టోరీకి కూడా ఈ యువ నటుడు ఓకే చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో రోషన్ ఓ సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ఒక్క గెటప్ కోసం 83 లుక్స్?

కొత్త దర్శకులతో పనిచేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు సూపర్‌స్టార్ రజనీకాంత్. ప్రస్తుతం ఆయన 'జైలర్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఆగస్ట్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఆ తర్వాత కమల్‌హాసన్ నిర్మాణ సంస్థలో కమల్‌తో కలిసి మల్టీస్టారర్ చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు తలైవా. దీనితోపాటు శివకార్తికేయన్ 'డాన్'ఫేం శిబి చక్రవర్తి దర్శకత్వంలో కూడా రజనీకాంత్ ఓ సినిమా చేయనున్నారు.వీశీజఊవం ఈ రెండు సినిమాలూ ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. అయితే.. దర్శకుడు సిబిచక్రవర్తి మాత్రం కాస్త స్పీడ్ మీదే ఉన్నాడు. 'జైలర్ 2' షూట్ పూర్తవ్వగానే.. తన సినిమాను పట్టాలెక్కించాలనే కృతనిశ్చయంతో ఉన్నారాయన. తాను చేయబోయే సినిమాలో రజనీకాంత్ గెటప్ చాలా కీలకం. అందుకే.. ఆ గెటప్ కోసం 83 లుక్స్‌ని డిజైన్ చేయించారట శిబిచక్రవర్తి. వాటిలో మూడు ఫైనల్ చేసి, ఆ మూడింటినీ రజనీకాంత్‌కు ప్రజెంట్ చేశారట. వాటిలో ఒకదాన్ని రజనీ ఫైనల్ చేయాలి. ఒక స్టార్ కోసం ఇంత విస్తృత స్థాయిలో లుక్ ఎక్స్‌పెరిమెంటేషన్ జరగడం భారతీయ సినీ చరిత్రలోనే అరుదైన విషయంగా చెప్పుకుంటున్నారు. దీనిపై తలైవా అభిమానుల్లో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 75ఏండ్ల రజనీపై ఇలాంటి ప్రయోగాలు కరెక్ట్ కాదంటూ కొందరు ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com